


మధ్యలో ఆపేసిన తారురోడ్డు

చుట్టుముట్టిన సోమశిల జలాలు

● భయాందోళనలో ప్రజలు


ఇంటిగోడలను తాకుతున్న సోమశిల వెనుకజలాలు

ఒంటిమిట్ట, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయంలో నీటిమట్టం పెరగడంతో వెనుకజలాలు గ్రామాలను చుట్టుముడుతున్నాయి. దీంతో మండలంలోని తప్పెటవారిపల్లె, పెన్నపేరూరు గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు సోమశిల జలాశయంలో నీటిమట్టం పెరుగుతుండడంతో బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. శుక్రవారం నాటికే పొలాలు నీటమునిగి పోయాయి. పెన్నపేరూరు, ఇబ్రహీంపేట రహదారి కూడా నీటమునిగింది. పొలాలకు నష్టపరిహారం చెల్లించి ఇళ్లకు పరిహారం చెల్లించకపోవడంతోనే ప్రజలు గ్రామం ఖాళీ చేయడం లేదు. కాగా ప్రతి ఏడాది వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోందని, విషపురుగుల దాడి ఎక్కువగా ఉందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

పట్టుదలతో మహోన్నత ఆశయాల సాధన

● మిసెస్ ఇండియా విజయలక్ష్మి


మిస్సెస్ ఇండియా విజయలక్ష్మిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

రాయచోటి(నేతాజీసర్కిల్), సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): పట్టుదలతో ప్రయత్నిస్తే మహోన్నత ఆశయాలు సాధించవచ్చని మిసెస్ ఇండియా కవ్వం విజయలక్ష్మి తెలిపారు. సంబేపల్లె మండలం మిన్నమరెడ్డిగారి పల్లెలో జన్మించిన ఆమె సంబేపల్లె పాఠశాలల్లో చదువుకొని మిస్సెస్ ఇండియాకు ఎంపికైన సందర్భంగా సంబేపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ గురువులు అందించిన స్ఫూర్తితోనే తాను విజేతనయ్యానని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. ప్రధానోపాధ్యాయుడు సుంకర రామకృష్ణ మాట్లాడుతూ తమ పాఠశాల పూర్వ విద్యార్థి కవ్వం విజయలక్ష్మి అందాల కిరీటాన్ని అందుకోవడం పాఠశాల కీర్తిని పెంచిం దన్నారు. ఇలాంటి గొప్ప స్థాయికి చేరిన పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, రిటైర్డ్ ఉపాధ్యా యులు వారాధిరెడ్డి, మిసెస్ ఇండియా తండ్రి కవ్వం రామాంజులురెడ్డి, స్థానికులు అర్జున్ రెడ్డి, ఖగేంద్రరాజు, దేవప్రసాద్‌రెడ్డి, అమర్‌నాథరెడ్డి, జయరామనాయక్, మహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక


ఎంపికైన రిషిత్‌వర్మ

పుల్లంపేట, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్-19 ఫుట్‌బాల్ పోటీలకు పుల్లంపేట ఆదర్శ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న రిషిత్‌వర్మ ఎంపికయ్యారు. శుక్రవారం కడప వైఎస్‌ఆర్ స్పోర్ట్స్ స్కూల్లో జరిగిన సెలక్షన్‌లో ప్రతిభ చూపారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరిగే రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ప్రాతినిథ్యం వహించనున్నట్లు ప్రిన్సిపాల్ లీలాశ్రీహరి, పీడీ నీలకంఠరావు తెలిపారు. ఈ సందర్భంగా రిషిత్‌వర్మను ఉపాధ్యాయ బృందం అభినందించింది.

వర్షమే జీవనాధారం..!


- బోరుబావి ఎరుగని కుగ్రామం
- వ్యవసాయానికి విద్యుత్తు లేని పల్లె
- ఆయకట్టు భూములన్నీ బీళ్లు
- కూలీ పనులకు పట్టణానికి పయనం
- అభివృద్ధి జాడ తెలియని కొండమీదపల్లె


మారుమూల కొండమీదపల్లె


మదనపల్లె, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మదనపల్లె మండలం పెంచుపాడు పంచాయతీలోని కొండమీదపల్లెలో మొత్తం 60 కుటుంబాలు ఉండగా, ఇప్పటికే 20 కుటుంబాలు వివిధ ప్రాంతాలకు ఉపాధి నిమిత్తం వలసపోయాయి. ఉన్న కుటుంబాలూ కనీస వసతులు లేక దయనీయ స్థితిలో కాలం గడుపుతున్నాయి. కొండలు, గుట్టల మధ్య మారుమూల అటవీ ప్రాంతంలోని ఈ గ్రామంలో ప్రతి కుటుంబానికీ ఎకరా నుంచి నాలుగెకరాల ఆయకట్టు భూములు ఉన్నాయి. బంగారం పండే ఈ భూములు వర్షాధారం పైనే సాగులో ఉంటాయి. మిగిలిన రబీ, ఎండాకాలంలో బీడుగా దర్శనమిస్తుంటాయి. ఖరీఫ్ సీజనే వీరి జీవనాధారంగా మారింది. ఒకవేళ వరుణదేవుడు ముఖం చాటేస్తే మాత్రం నిండా మునిగిపోయినట్లే, ఈ పరిస్థితిలో ప్రత్యామ్నాయంగా నీటి ఆధారిత పంటలు సాగు చేద్దామంటే.. బోరు బావుల జాడే లేదు. అప్పో సప్పో చేసి బోరు వేసుకున్నా.. విద్యుత్తు లేక వారంతా కూలీబాట పడుతున్నారు. కొన్నేళ్లుగా ఈ గ్రామం త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాకు పోరాటం చేస్తున్నా.. ఫలితం లేదు. ప్రత్యామ్నాయంగా వ్యవసాయ కూలీలుగా, పట్టణాల్లో కార్మికులుగా జీవనపోరాటం చేస్తున్నారు. తమకు త్రీఫేజ్ విద్యుత్తు సౌకర్యం కల్పిస్తే.. శక్తి మేర బోరు బావులు తవ్వుకుని, స్థానికంగా ఉంటూ ఏటా రెండు పంటలు పండించుకుంటామని అటు పాలకులు, ఇటు అధికారులను ఏళ్ల తరబడి వేడుకుంటున్నా ఫలితం లేదు.

పెంచుపాడు పంచాయతీ పరిధిలోని కొండమీదపల్లెకు కోటవారిపల్లె పంచాయతీ అడవిలోపల్లె అటవీప్రాంతం గుండా వెళ్లాల్సి వుంది. ఈ గ్రామం ఏర్పడిన వందేళ్ల నుంచి కూడా నాలుగేళ్ల క్రితం వరకూ కాలిబాటే వీరికి శరణ్యం. పెంచుపాడు నుంచి అడవిలో కొండల మధ్య ఆరు కి.మి. కాలిబాటన వెళ్లేవారు. అయితే నాలుగేళ్ల క్రితం అడవిలోపల్లె గుండా తారురోడ్డు నిర్మాణం చేపట్టారు. అది కూడా మధ్యలో కొంత దూరం పనులు ఆపేశారు. అప్పటి వరకూ ద్విచక్ర వాహనం కూడా ఆ గ్రామానికి వెళ్లే పరిస్థితి లేదు. రోడ్డు నిర్మాణం కొంతలో కొంత ఊరటనిచ్చినట్లయింది.

కేంద్రం కరుణిస్తే.. అటవీశాఖ అడ్డు..


అభ్యంతరాలతో అటవీ సరిహద్దుతో ఆపేసిన విద్యుత్తు స్తంభాలు

కొన్నేళ్లుగా వీరు చేస్తున్న పోరాటానికి కేంద్ర పథకం కూడా తోడైంది. గ్రామాలకు సరఫరా అవుతున్న విద్యుత్తును పల్లెలకు, వ్యవసాయానికి వేరు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆర్‌డీఎస్ పథకాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా అడవిలోపల్లె రోడ్డు మార్గం గుండా కొండమీదపల్లెకు కొత్తగా విద్యుత్తులైన్ ప్రతిపాదన చేశారు. ఈ క్రమంలో ఇప్పటికే సగం దూరం విద్యుత్తు స్తంభాలు నాటగా, అటవీ సరిహద్దు వద్ద ఆ శాఖ కరెంటు పనులు ఆపేసింది. అనుమతి లేదంటూ మోకాలడ్డింది. వాస్తవంగా తీసుకుంటే... కేంద్ర విద్యుత్తు పథకం లేకుంటే ఈ గ్రామానికి ఇప్పటికీ త్రీఫేజ్ కరెంటు వచ్చేది కాదేమో. ఇలాంటి పరిస్థితిలో కొన్నేళ్లుగా వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ఇక్కడి ప్రజలకు ఆశాభంగం కలిగింది. ప్రస్తుతం పనులు ఆగిపోవడంతో ఊరు ఊరంతా లబోదిబోమంటున్నారు.


కొండమీదపల్లెకు వెళ్లే దారి దుస్థితి

రోడ్డుకు లేని ఆక్షేపణ కరెంటుకెందుకు?

అడవిలోపల్లె అటవీ మార్గంలో గత వైసీపీ ప్రభుత్వం ఎలాంటి అనుమతులు లేకుండానే తారురోడ్డు నిర్మాణం చేపట్టింది. అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు విద్యుత్తు లైన్‌కు ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆ రోడ్డు పనులు కూడా కొంత వరకూ పెండింగ్‌లో ఉన్నాయి. ఇదిలా వుండగా... ఆ గ్రామానికి పెంచుపాడు అటవీ ప్రాంతం నుంచి 30 ఏళ్ల క్రితం కొండల మధ్య సింగిల్ ఫేజ్‌లో విద్యుత్తు లైన్ లాగారు. అదే ప్రస్తుతం గ్రామంలో నివాసాలకు వెలుగునిస్తోంది. గాలి, వర్షం వస్తే అంతే.. అడవిలో ఎక్కడ లైన్ తెగిపోయిందో, ఎక్కడ అంతరాయం ఏర్పడిందో తెలుసుకోలేని పరిస్థితి. 50 ఏళ్ల క్రితం తాగునీటి అవసరాలకు తవ్విన చేదబావులే వారికి దిక్కు. ఇక్కడ సింగిల్ ఫేజ్ తాగునీటి పథకం ఉన్నా.. అలవాటు ప్రకారం వారంతా ఇప్పటికీ ఆ బావి నీటినే వినియోగిస్తున్నారు. ఇక్కడ దళిత, వాల్మీకులు ఉండటంతో ఇప్పటికీ వేర్వేరుగా ఉన్న బావుల్లోని నీటిని వాడుకుంటున్నారు.


ఇప్పటికీ తాగునీటికి వాడుతున్న చేదబావి

వరుణ దేవుడు కరుణిస్తే కానీ.. పొలంలో హలం తిరగని గ్రామం.. ఇప్పటికీ చేద బావితోనే తాగునీరు.. కనీస సౌకర్యాలైన రోడ్లు, కాలువలు, శానిటేషన్ ఊసేలేని పల్లె.. ఉపాధికోసం పొట్టచేత పట్టుకుని పట్టణానికి పరుగులు తీయాల్సిన దయనీయ పరిస్థితి.. స్వాతంత్ర్యం సిద్ధించి 76 ఏళ్లు పూర్తయినా అనాగరికంలో ఉండే ప్రజలు.. ఇతర పల్లెలు, పట్టణ వాసులతో సంబంధమే లేని కుగ్రామం.. ప్రస్తుత సమాజం సాంకేతికపరంగా దూసుకుపోతున్నా.. బోరుబావి ఎరుగని మారుమూల కొండ ప్రాంతం ఎక్కడో అనుకుంటున్నారా..? అయితే ఈ కథనం పూర్తిగా చదవాల్సిందే.

ఆలయాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

● దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్


బీరంగిలో ఆలయాన్ని పరిశీలిస్తున్న ఎండోమెంట్ ఏసీ విశ్వనాథ్

బి.కొత్తకోట/పెద్దతిప్పసముద్రం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని దేవదాయశాఖ పరిధిలోని హిందూ దేవాలయాలు, ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఆ శాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం రేణుకా పరంజ్యోతి, బీరంగమ్మ ఆలయాలను ఆయన పరిశీలించారు. ఆలయాల చరిత్ర, మాన్యం భూములు, ధూపదీప నైవేద్యాలపై పూజారులతో ఆయన మాట్లాడుతూ విలువైన ఆస్తులు ఉండికూడా సరైన నిర్వహణ లేక జిల్లాలో ఎన్నో ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదని, వాటిని గుర్తించి తగు చర్యలు తీసుకోనున్నామన్నారు. అనంతరం బీరంగి, గట్టు ఆర్‌ఎస్‌కెలను తనిఖీ చేశారు. మండల ప్రత్యేకాధికారి హోదాలో రైతులకు యూరియా పంపిణీని పర్యవేక్షించారు. యూరియా కొరత ఏమీ లేదని ప్రభుత్వంపై బురద జల్లేందుకు జరుగుతున్న ప్రయత్నం తప్ప ఏమీ లేదన్నారు. ఆయన వెంట ఏఓ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

13 ఆలయాలకు నిధులు విడుదల

పెద్దతిప్పసముద్రం మండలంలోని పలు ప్రధాన ఆలయాలను శుక్రవారం జిల్లా దేవదాయశాఖ డిప్యూటీ కమిషనర్ విశ్వనాథ్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఉదయం బూచిపల్లెలోని చెన్నకేశవస్వామి ఆలయం, సోమేశ్వరాలయాలను తనిఖీ చేసిన ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఆలయాలకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పలు ఆలయాలు కనీస పూజలకు నోచుకోకుండా పోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండలంలోని 13 ప్రధాన ఆలయాలకు ఒక్కో ఆలయానికి రూ.10 వేలు నిధులు విడుదల చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట దేవదాయ శాఖ సిబ్బందితో పాటు ఆయా ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

విరిసిన కళ.. ఆనందాల హేల

● ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు ● ఉల్లాసంగా, ఉత్సాహంగా ముగిసిన కళాఉత్సవ్-2025 పోటీలు





కళా ఉత్సవ్- 2025 పోటీల్లో నృత్య కళల విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఈవో సుబ్రమణ్యం తదితరులు, నృత్య కళను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

రాయచోటిటౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యో తి): పాఠాలు చదువుతూ బిజీగా ఉండే విద్యార్థులు తమలోని ప్రతిభను బయటకు తీశారు. వివిధ సాంస్కృతిక పోటీల్లో సత్తా చాటి శభాష్ అనిపించుకున్నారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణం లోని జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్)లో రెండు రోజుల పాటు నిర్వహించిన ఉమ్మడి వైఎస్‌ఆర్ కడప జిల్లా స్థాయి కళా ఉత్సవ్ -2025 పోటీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగాయి. శుక్రవారంతో ముగిసిన ఈ పోటీ ల్లో విద్యార్థినీ, విద్యార్థులు ఆరు కళారూపా ల్లో 12 అంశాలకు సంబంధించి వ్యక్తిగత బృందాలకు నిర్వహించిన ఈ పోటీల్లో 37 పాఠశాలలకు సంబంధించిన 110 మంది విద్యార్థినీ, విద్యార్థులు పోటాపోటీగా ఆద్యం తం ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీ లకు ఎంపికైన విజేతల వివరాలను డీఈవో డాక్టర్ కె.సుబ్రమణ్యం ప్రకటించారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విజేతలకు జ్ఞాపి కలు, సర్టిఫికెట్లను అదజేశారు. ఈ కార్యక్ర మంలో న్యాయ నిర్ణేతలుగా కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం పొందిన ప్రముఖ రచయిత డాక్టర్ వేంపల్లి గంగాధర్, నాట్య కళాకారుడు స్వతంత్ర బాబు, సంగీత ఉపాధ్యాయులు నాగభూషణం వ్యవహరించా రు. జిల్లాస్థాయి విజేతలుగా ఎంపికైన వారు అక్టోబరు 24, 25 తేదీల్లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కళాఉత్సవ్ పోటీల్లో పాల్గొంటార ని జిల్లా నోడల్‌అధికారి మడితాటి నరసింహా రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, డీసీఈబీ సెక్రటరీ నాగమునిరెడ్డి, డైట్ అధ్యా పకులు, ఛాత్రో పాధ్యాయులు, జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన గైడ్ టీచర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పాతచీరలే.. కంచెలుగా..!

● పొలం చుట్టూ పాత చీరలు, మెష్‌లు కట్టిన రైతులు ● వింత శబ్దాలు చేసే మైక్‌ల ఏర్పాటు ● అడవిపందుల నుంచి పంటను కాపాడుకునే పాట్లు

పచ్చని పంట పొలాలు. ఆ పొలాల చుట్టూ కంచె వేసినట్లుగా రంగురంగుల చీరలు.. మధ్యలో అక్కడక్కడా విచిత్రమైన శబ్దాలు చేసే మైకులు.. అందమైన హీరోయిన్ల అర్ధనగ్న ఫ్లెక్సీలు. ఎందుకు రైతులు ఇలా చేస్తున్నారని అనుకుంటున్నారా..! కష్టాన్ని నమ్ముకుని స్వేదాన్ని చిందించే రైతులు.. పంటలను అడవిపందుల బారి నుంచి కాపాడుకునేందుకు ఇలా తమకు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుంటున్నారు.



చేను మధ్యలో చెట్టుకు ఏర్పాటు చేసిన మైకు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లెలో రైతులు ఎక్కువగా వేరుశెనగ, వరి, మొక్కజొన్న సాగు చేస్తారు. ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన వేరుశెనగ కాయలు బుడ్డల దశలో ఉన్నాయి. అయితే ఈ పొలాలు ఎక్కువగా అడవికి సమీపంలో ఉండటంతో అడవిపందుల బెడద ఎక్కువగా ఉంటోంది. రాత్రి వేళల్లో అడవిపందులు గుంపులు గుంపులుగా పంట పొలాల్లోకి చొరబడి బీభత్సం సృష్టిస్తున్నాయి. వేరుశెనగ, మొక్కజొన్న.. పంట ఏదైనా తీరని నష్టాన్ని మిగిలిస్తున్నాయి. విత్తు విత్తినప్పటి నుంచి పంట చేతికొచ్చి మార్కెట్‌కు తరలించే వరకు కంటిమీద కునుకు లేకుండా కాపాలా కాస్తున్నా.. ఏదో ఒక సమయంలో అడవి పందులు పంటలపై పడి నష్టపరచడం రైతుకు తలనొప్పిగా మారింది. దీంతో బాధిత రైతులు అడవిపందుల బారి నుంచి పంటలను కాపాడుకోవడానికి పలు రకాల పద్ధతులు అవలంబిస్తున్నారు. పొలాల చుట్టూ సుమారు మూడు అడుగుల మేర ఎత్తుతో రంగు రంగుల పాత చీరలు, నర్సరీ మెష్‌లు, వలలు వంటివి కడుతున్నారు. మరి కొంతమంది రైతులు వినూత్నంగా ఆలోచించి అడవిపందులు పంట పొలాల్లోకి ప్రవేశించకుండా బ్యాటరీ మైక్‌లు ఏర్పాటు చేసి వింత శబ్దాలతో పంటలను రక్షించుకుంటున్నారు.

చేను మధ్యలో మైక్‌లు..

పలువురు రైతులు వినూత్నంగా ఆలోచించి పంటలను రక్షించుకోవడానికి మనుషులు, కుక్కల అరుపులు వచ్చే బ్యాటరీ మైక్‌లను చేలల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో మైక్‌ను తంబళ్లపల్లె, మదనపల్లె పట్టణాల నుంచి రూ.500 నుంచి రూ.600ల వరకు వెచ్చించి తెచ్చుకున్నట్లు రైతులు చెబుతున్నారు. వీటిలో మెమరీ కార్డు ఆప్షన్ ఉంటుంది. మెమరీ కార్డులో మనిషి అరిచినట్లుగా హై..హై.. హండ్..హండ్ అని.. కుక్కలు అరిచినట్లుగా భౌ..భౌ.. అనే శబ్దాలు రికార్డింగై ఉంటాయి. పగలంతా ఇంటి వద్ద మైక్‌కు చార్జింగ్ పెట్టి.. రాత్రి వేళ పంట మధ్యలో ఓ చోట చెట్టుకు కాని, కర్రకు కాని మైక్‌ను ఏర్పాటు చేసి ఆన్ చేస్తారు. అచ్చం మనిషి పొలంలో అరిచినట్టుగానే రాత్రంతా మైక్ శబ్దాలు చేస్తూ ఉంటుంది. దీంతో అడవి జంతువులు పొలంలో మనుషులు ఉన్నారనుకుని రావడానికి భయపడుతున్నాయని రైతులు చెపుతున్నారు.

టమోటా తోటలో హీరోయిన్ల ఫ్లెక్సీలు

టమోటా పంటను కష్టపడి సాగు చేసిన రైతులు ఇతరుల చూపు పంటపై పడకుండా తోటలో అక్కడక్కడా హీరోయిన్ల అర్ధనగ్న ఫ్లెక్సీలు పెట్టి దృష్టిని మళ్లిస్తున్నారు. టమోటా ధర ఎక్కువగా ఉన్నపుడు రోడ్ల మీద వెళ్లే బాటసారుల కన్ను తోటపై పడి దిగుబడి తగ్గే అవకాశం ఉండటంతో తోటలో హీరోయిన్ల ఫ్లెక్సీలు పెడుతున్నామని, దీంతో ఇతరుల కన్ను తోటపై పడకుండా ఫ్లెక్సీల మీద పడుతుందని రైతులు చెపుతున్నారు.



వేరుశెనగ పంట రక్షణకు కంచెలా చేను చుట్టూరా కట్టిన రంగు రంగుల పాత చీరలు

పందులు ధ్వంసం చేస్తున్నాయి



మూడు ఎకరాల పొలం కౌలుకు తీసుకుని వేరుశెనగ సాగు చేశాను. అడవి పందుల బెడద ఎక్కువగా ఉండటంతో ముందు జాగ్రత్తగా పాత చీరలు కొనుక్కొచ్చి చేను చుట్టూ కట్టాను. ప్రస్తుతం బుడ్డలు పట్టగా అడవి పందుల బెడద ఎక్కువైంది. ఎంత జాగ్రత్తగా ఉన్నా వచ్చి పంట మీద పడుతున్నాయి.

- ఆంజినేయులు, రైతు, తంబళ్లపల్లె

చేనుచుట్టూ చీరలు కట్టాము



రెండు ఎకరాల్లో వేరుశెనగ సాగు చేశాను. ప్రస్తుతం కాయలు బుడ్డలు పడుతున్నాయి. అడవిపందుల బెడద ఉండటంతో చేను చుట్టూ నాలుగు అడుగుల మేర ఎత్తుతో పాత చీరలు కట్టించాను. అయినా మేము లేని సమయంలో ఏదో మూల నుంచి వచ్చి పంటను ధ్వంసం చేస్తున్నాయి.

- సతీశ్, వేరుశెనగ రైతు, తంబళ్లపల్లె

మీ సేవలు మరువలేనివి

● బదిలీపై వెళుతున్న కలెక్టర్‌ను ఘనంగా సన్మానించిన టీడీపీ ప్రధాన నేతలు



కలెక్టర్ శ్రీధర్‌ను సన్మానిస్తున్న టీడీపీ నేతలు

రాయచోటి టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కలెక్టర్ చామకూరి శ్రీధర్ చేసిన సేవలు మరువలేనివని రాయచోటి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఖాదర్‌బాషా, పట్టణ అధ్యక్షుడు ఖాదర్‌వలి, టీడీపీ నాయకుడు గంగిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మదన్ మోహన్‌రెడ్డి, లక్కిరెడ్డిపల్లె మదన్‌లు కొనియాడారు. శుక్రవారం వారు కలెక్టర్ చామకూరి శ్రీధర్‌ను దుశ్శా లువాలతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ విస్తరింపజేసేలా అధికారులకు దిశానిర్దేశం చేస్తూ జిల్లా వ్యాప్తంగా సుపరిపాలన అందించారన్నారు. ప్రతి చిరు ఉద్యోగం నుంచి జిల్లా అధికారులకు బదిలీ సర్వసాధారణమని, ఎక్కడ పనిచేసినా నిస్వా ర్థమైన సేవలు అందించినప్పుడే అధికారికి తగిన గుర్తింపు లభిస్తుందని వారు తెలియజేశారు.

సేంద్రియ ఎరువులతో లాభదాయకం

● జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ

పుల్లంపేట, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సేంద్రియ వ్యవసాయంతో భూమిని కాపాడుకోవడమే గాకుండా అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని వత్తలూరు, పీవీజీపల్లె, రంగంపల్లెల్లో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. వత్తలూరులో ఆయన మాట్లాడుతూ యూరియా వాడకం వల్ల భూసారం క్రమంగా తగ్గిపోయి పంటలకు చీడపీడలు పెరుగుతాయని, సేద్యం ఖర్చులు పెరిగి లాభాలు తగ్గుతాయన్నారు. ఏడీఏ మణి, వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్, టీడీపీ నాయకులు కాపెర్ల చంద్రశేఖర్‌నాయుడు, వెంకటసుబ్బయ్యయాదవ్, మారోతు మల్లి, బీమా శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో బావురుపిల్లి మృతి

● పులిపిల్ల అనే ప్రచారాన్ని తోసిపుచ్చిన అధికారులు



బావురుపిల్లి చర్మాన్ని పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు

బి.కొత్తకోట, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ దిగువన వున్న సిరి కల్చర్ పార్క్ సమీ పంలో శుక్రవారం ఓ అడవిజంతువు రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. చిన్నపాటి జంతువు గుర్తు తెలియని వాహనం కింద పడటంతో రోడ్డుకు అతుక్కుపోయి కేవలం చర్మం మాత్రమే కనపడు తోంది. ఈ ఘటనలో మృతిచెందింది పులిపిల్ల అంటూ ప్రచారం జరిగింది. సమాచారం అందుకున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శివకుమార్ హుటాహుటిన తమ సిబ్బందిని సంఘటనా స్థలానికి పంపించి ఘటనపై ఆరా తీశారు. చనిపోయింది పులిపిల్ల కాదని, బావురు పిల్లిగా పిలుచుకునే అడివిపిల్లి అని నిర్ధారించారు. ఈ విషయమై శివకుమార్ మాట్లాడుతూ మచ్చలున్న కారణంగా పులిపిల్ల అంటూ ప్రచారం చేశారని, దీనిపై ఎవరూ అపోహలు పెట్టుకోవద్దన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు..



ప్రమాద స్థలంలో పడి ఉన్న వృద్ధురాలు

చిన్నమండెం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేశాపురం వద్ద మతిస్థిమితం లేని వృద్ధురాలు (60) మృతి చెందినట్లు ఎస్‌ఐ సుధాకర్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం... గురువారం రాత్రి బెంగుళూరు- కడప జాతీయ రహదారిపై మతిస్థిమితం లేని ఒక వృద్ధురాలిని గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. విషయం గమనించిన స్థానికులు సమాచారం అందించడంతో శుక్రవారం తెల్లవారుజామున సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలను సేకరించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని రాయచోటిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు..



నాగార్జున మృతదేహం

మదనపల్లెఅర్బన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మదనపల్లె మండలంలో చోటు చేసుకుంది. గురువారం రాత్రి కాశీరావుపేట వద్ద హైవేలో బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో మదనపల్లె పట్టణం, ఎస్టేట్‌కు చెందిన చేనేత కార్మికుడు గురుమూర్తి కుమారుడు నాగార్జున(30) అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మూడేళ్ల క్రితం వాయల్పాడు మండలం, చింతపర్తికి చెందిన లావణ్యతో వివాహమైంది. భార్య అమ్మగారి ఇంట్లో ఉండడంతో తీసుకురావడానికి వెళుతూ ప్రమాదం జరిగింది. అనంతరం శుక్రవారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు తాలుకా సీఐ కళా వెంకటరమణ కేసు నమోదు చేసి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అత్తపై దాడి కేసులో అల్లుడి అరెస్ట్



పోలీసుల అదుపులో ముద్దాయి నరసింహులు

నందలూరు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): అత్తపై దాడి చేసిన అల్లుడిని అరెస్టు చేసినట్లు ఏఎస్పీ మనోజ్ రామ్‌నాథ్ హెగ్డే తెలిపారు. శుక్రవారం విలేకరులకు ఆయన వివరాలు వెల్లడించారు. అనంతపురానికి చెందిన నరసింహులుకు 13 ఏళ్ల క్రితం పద్మావతిబాయి కుమార్తె మంజుల బాయితో వివాహమైంది. వారికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే నరసింహులు చెడు అలవాట్లకు బానిసై భార్య పిల్లలను పట్టించుకోకుండా వారిని హింసిస్తూ ఉండడంతో భార్య తన ఇద్దరు పిల్లల్ని తన తల్లి పద్మావతిబాయి దగ్గర ఉంచి కువైత్‌కు వెళ్లింది. తన భార్యాపిల్లలు దూరం కావడానికి అత్తే కారణమని పగ పెంచుకున్న అతను పథకం ప్రకారం ఈ నెల 7న సాయంత్రం మచ్చుకత్తితో ఇంటివద్ద ఉన్న పద్మావతిబాయిపై దాడి చేశాడు. ఆమె కోడలు శ్యామలాబాయి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన నందలూరు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి శుక్రవారం నందలూరు కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు.

జిల్లా ఆస్పత్రిని తనిఖీ



వైద్యురాలితో మాట్లాడుతున్న ఎన్టీఆర్ వైద్యాధికారి లోకవర్ధన్

మదనపల్లెఅర్బన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా ప్రభుత్వ ఆస్ప త్రిని ఎన్టీఆర్ వైద్య జిల్లా అధి కారి డాక్టర్ లోక వర్ధన్ శుక్రవారం తనిఖీ చేపట్టారు. ఆయన ఆస్పత్రి లోని అంబులెన్స్‌లను, ఎన్టీఆర్ వైద్య కేంద్రంలో రికార్డులను పరిశీ లించారు. అత్యవసర విభాగంలో డాక్టర్స్‌తో కలిసి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ మదనపల్లె జిల్లా ఆస్పత్రి నుంచి రెఫర్లు ఎక్కువ వెళుతున్నట్లు తన దృష్టికి వచ్చిం దన్నారు. అంబులెన్స్‌లు మండల పరిధిలో అత్యవసర కేసులకు అందుబాటులో లేకుండా ఇతర జిల్లాలైన తిరుపతి, నెల్లూరుకు పంపడం సరికాదన్నారు. రెఫర్లతో నిరుపేద రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఇక్కడ డాక్టర్లు, నర్సులు ప్రైవేట్ స్కానింగ్‌లకు, ప్రైవేట్ ఆస్పత్రులకు కేసులను పంపి మామూళ్లు తీసుకుంటున్న సంఘటనలు ఉన్నాయని, అలా జరిపిన లావాదేవీలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రెఫర్లు కారణంగా ప్రైవేట్ అంబులెన్స్‌కు గిరాకీ పట్టివ్వడమే కాక ఇది వ్యాపారంగా నిర్వహిస్తున్నారని చెప్పారు.

రామాలయం నిర్మాణంపై వివాదం

● పోలీసుస్టేషన్‌కు తరలివచ్చిన గ్రామస్థులు



తాలుకా పోలీసుస్టేషన్‌కు విచ్చేసిన పోతబోలు గ్రామస్థులు

మదనపల్లెఅర్బన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): పోతబోలు హరిజన వాడలో రామస్వామి పాత గుడిని తొలగించి నూతన ఆలయం నిర్మాణానికి పనులు చేపడుతుండగా నారాయణప్ప, ఆయన భార్య నాగరత్నమ్మ స్థలం తమదని పనులు అడ్డుకున్నారు. దీనిపై ఆగ్ర హించిన గ్రామస్థులు నారాయణప్ప, నాగరత్నమ్మ దంపతులపై దాడిచేసి గాయపర్చినట్లు తాలుకా పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. హరిజనవాడలో టీటీడీ ఆధ్వర్యంలో రామాలయం నిర్మాణా నికి రూ.45 లక్షలు నిధులు మంజూరయ్యాని గ్రామస్థులు తెలిపారు. దీంతో గ్రామస్థులంతా కలిసి గ్రామంలో మరికొంత సొమ్మును చందాలతో నూతన ఆలయం నిర్మాణానికి పనులు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. అయితే ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవ డంతో తమపై దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తమపై పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేశారని తెలుసుకున్న పోతబోలు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తాలుకా పోలీసుస్టేషన్‌కు తరలివచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాలుకా సీఐ కళా వెంకటరమణ వివ రాలు సేకరించారు. ఆలయ నిర్మాణానికి అనుమతులు ఉండడంతో నిర్మాణ సమయంలో ఎవరూ గొడవ పడరాదని సూచించారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు విచారణ చేపడతామని సీఐ తెలిపారు.

వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం

● వాటర్ హీటర్ పట్టుకోవడంతో గాయాలు

ములకలచెరువు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): నీటిని వేడి చేసే కరెంటు వాటర్ హీటర్‌ను పట్టుకోవడంతో వెంకటలక్ష్మమ్మ గాయపడింది. పోలీసుల కథనం మేరకు... కాలువపల్లె పంచాయతీ రెడ్డివారిపల్లె వాసి బయారెడ్డి భార్య వెంకటలక్ష్మమ్మ నెల రోజుల కిందట బెంగళూరు నుంచి బస్సులో వస్తుండగా ఎగిరిపడి నడుము విరిగి మంచానికే పరిమితమైంది. ఈ క్రమంలో జీవితం మీద విరక్తి చెంది శుక్రవారం ఉదయం ఇంట్లో నీటిని వేడి చేసేందుకు బకెట్‌లో ఉంచిన వాటర్ హీటర్‌ను పట్టుకుంది. దీంతో వృద్ధురాలి రెండు చేతులు కాలి తీవ్రంగా గాయపడింది. సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది ఉమాదేవి, షామీర్‌బాషా ప్రథమ చికిత్స అందించి మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ డీలర్లకు ఈ-పాస్‌మిషన్లు

● లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్‌కార్డులు

● నేటి నుంచి పంపిణీ

● సీఎస్ డీటీ ఫిరోజ్‌ఖాన్ వెల్లడి



రేషన్ డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న డీటీ ఫిరోజ్‌ఖాన్

మదనపల్లె, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): రేషన్‌షాపు డీలర్లకు కొత్తగా స్మార్ట్ ఈ-పాస్ మిషన్లు, లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసిందని స్థానిక సీఎస్ డీటీ ఎన్.ఫిరోజ్‌ఖాన్ వెల్లడించారు. ఇందులో భాగంగా శనివారం నుంచి స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఈ-పాస్ యంత్రాలను ఇవ్వనున్నట్లు ప్రకటించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో శుక్రవారం రేషన్ డీలర్లు, సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలతో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా కార్డుదారులకు స్మార్ట్‌రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించిన విధివిధానాలు, సాంకేతికతను వివరిస్తూ, వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు అవగాహన కల్పించారు. స్థానిక తహసీల్దార్ కిశోర్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డీటీ మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న ఈ-పాస్ యంత్రాలను వెనక్కి ఇచ్చేసి, కొత్త స్మార్ట్ ఈ-మిషన్లను తీసుకోవాలని సూచించారు. వీటి ద్వారా రేషన్ సరుకుల పంపిణీ మరింత పారదర్శకంగా, సులభంగా జరగడమే కాకుండా రేషన్ డీలర్లకు సరుకుల పంపిణీలో ఎదురవుతున్న ఇబ్బందులు ఉండవని తేల్చి చెప్పారు.

ఇక ఆది లేక సోమవారం నుంచి కార్డుదారులకు స్మార్ట్ రేషన్‌కార్డులు పక్కాగా, పకడ్బందీగా చేయాలని ఫిరోజ్‌ఖాన్ ఆదేశించారు. మొదటగా 65 ఏళ్ల పైబడిన వృద్ధులు, వికలాంగులు, బెడ్‌రిడెన్‌లకు ఇంటికే వెళ్లి ఈకేవైసీతో పాటు బయోమెట్రిక్ విధానంతో రేషన్ డీలర్, సచివాలయ ఉద్యోగి సంయుక్తంగా కార్డులు పంపిణీ చేయాలన్నారు. ఇందులో రేషన్‌డీలర్, సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. తర్వాత సాధారణ కార్డుదారులకు రేషన్ షాపులోనే రేషన్ డీలర్లు లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేయవచ్చని, అందులో కూడా బయోమెట్రిక్ తప్పనిసరిగా డీటీ పేర్కొన్నారు. ఈ కొత్తరకం మిషన్‌లో ఫొటోతో పాటు వాయిస్ రికార్డు ఉంటుందని, పంపిణీ సమయంలో కార్డుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వివరించారు. ఈ సమావేశంలో గోదాము డీటీ ఆర్.ఆర్ముగం, రేషన్‌డీలర్ల సంఘం నాయకులు ఎస్.మౌలాలి, ఖాజాహుస్సేన్, ఇమాంఖాసీం, కళాధర్, జె.మురళి, సుధీర్‌బాబు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్ ఆత్మహత్య



పవన్‌కుమార్

రాయచోటిటౌన్, సెప్టెంబరు 12: పట్టణంలో ఎస్ఎస్ కాలనీలో ఉన్న కరూర్ వైశ్యా బ్యాంకు మేనేజర్ చప్పిడి పవన్‌కుమార్ నాయుడు (35), శుక్రవారం ఆ బ్యాంకు బాత్‌రూంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం గమనించిన సిబ్బంది ఆయనను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. రాజంపేట నియోజకవర్గం సుండుపల్లి మండలం చప్పిడివాండ్లపల్లెకు చెందిన పవన్‌కుమార్ ఐదు నెలల క్రితమే రాయచోటిలోని కరూర్ వైశ్యా బ్యాంకు మేనేజరుగా బాధ్యతలు స్వీకరించాడు. సమాచారం అందుకున్న పోలీసులు బ్యాంకులోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించారు. కాగా, తన భర్త ఆత్మహత్యకు పని వత్తిడే కారణమని మృతుడి భార్య అనూష ఆరోపించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సీఐ వెంకటాచలపతి తెలిపారు.

ప్రైవేటు బస్సు ఢీకొని ఇద్దరి మృతి



ఘటనా స్థలంలో పడి ఉన్న మృతదేహాలు

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు బస్సు ఢీకొనడంతో ఇద్దరు మృతిచెందిన సంఘటన మండలంలోని మంగంపేట వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్‌ఐ మహేశ్ కథనం మేరకు మంగళంపల్లికి చెందిన అంకమ్మ (70)రామచంద్రయ్య, మరో మహిళ రోడ్డు దాటుతుండగా రాజంపేట నుంచి వస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో అంకమ్మ, రామచంద్రయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మరో మహిళ పరిస్థితి విషమంగా ఉందని వివరించారు. మృతదేహాలతో పాటు, గాయపడిన మహిళను కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మంచుకురిసే వేళలో...!


● మేఘాలలో తేలియాడిన హార్సిలీహిల్స్

● అద్భుత దృశ్యాలతో పర్యాటకుల పరవశం

బి.కొత్తకోట, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్‌ను చల్లటి మేఘాలు కమ్మేశాయి. గురు, శుక్రవారాల్లో చుట్టపక్కల ప్రాంతాల్లో వర్షం కురవడంతో పాటు, ఆకాశం మేఘావృతమై మబ్బులు కమ్ముకున్నాయి. తేమతో కూడిన వాతావరణంతో చలిగాలులు వీచాయి. సముద్రమట్టానికి 4312 అడుగుల ఎత్తున ఉన్న హిల్‌స్టేషన్ కావడంతో కొండను మేఘాలు చుట్టేశాయి. 20 అడుగుల దూరంలో ఉన్న మనుషులు, వాహనాలు కూడా కనిపించని విధంగా దట్టమైన మేఘాలు విహరించాయి. హిల్స్‌పై నున్న వ్యూపాయింట్లు, గాలిబండ, ఘాట్‌రోడ్డు, అటవీ ప్రాగణంలో మేఘాల సంచారం చూపరులను కట్టిపడేసింది. ఆహ్లాదకరమైన వాతావరణంలో కొండపై విహరిస్తూ పర్యాటకులు పరవశించిపోయారు.



పర్యాటకులకు స్వాగతం పలుకుతున్న హిల్స్ ముఖద్వారం



శీతాకాలాన్ని తలపిస్తున్న టూరిజం ప్రాంగణం

కబడ్డీ ఎంపికలకు అనూహ్య స్పందన



ఎంపికైన క్రీడాకారులతో నిర్వాహకులు

కడప స్పోర్ట్స్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కడప డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జూనియర్ బాలబాలికల ఎంపికలకు అనూహ్య స్పందన లభించింది. ఈ మేరకు అమ్మాయిలు 150 మంది బాలికలు, 200మంది బాలురు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి డీఎస్‌డీవో కె.జగన్నాథరెడ్డి హాజరై పోటీల్లో మెరుగైన ప్రదర్శన చేసిన బాలబాలికలను ఎంపిక చేశారు. ఎంపికైన వారు ఈనెల 22, 23, 24, 25వ తేదీల్లో విజయవాడ ఎగ్జిబిషన్ గ్రౌండ్ (గొల్లపూడి)లో జరగనున్న అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కిరణ్, జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ శ్రీకాంత్‌రెడ్డి, చంద్రావతి, జిల్లా కబడ్డీ ప్రెసిడెంటు గురుశేఖర్, సెక్రటరీ సుబ్బయ్య, కబడ్డీ కోచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదకరంగా ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలు

స్కూలుగేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సాగుతున్న వివిధ క్రీడల ఎంపికలు ఆహ్లాదకర వాతావరణంలో సాగుతున్నాయని ఎస్‌జీఎఫ్ సెక్రటరీలు చంద్రావతి, శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కడప డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో టెన్నిస్, సాఫ్ట్‌టెన్నిస్, టేబుల్ టెన్నిస్, ఊషూ, తంగెట, ఖురేష్ తదితర పోటీలు జరిగాయి. ఇందులో అండర్-14, 17 బాలబాలికల ఉమ్మడి కడప జిల్లా నుంచి దాదాపు 350కి పైగా హాజరయ్యారన్నారు. పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా డీఎస్‌డీవో జగన్నాథరెడ్డి హాజరయ్యారు. అలాగే అండర్-19 బాలబాలికల ఎంపికలు రిమ్స్ సమీపంలోని స్పోర్ట్స్ స్కూలులో నిర్వహించారు. ఇందులో ఆర్చరీ, ఫుట్‌బాల్, వెయిట్ లిఫ్టింగ్, జిమ్నాస్టిక్ పోటీలు జరిగాయి.

15న జిల్లా స్థాయి సీనియర్స్ సాఫ్ట్‌టెన్నిస్ క్రీడాకారుల ఎంపికలు

కడప స్పోర్ట్స్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కడప డీఎస్ఏ స్టేడియంలో ఈనెల 15వ తేదీన జిల్లాస్థాయి సీనియర్స్ పురుషులు, మహిళల సాఫ్ట్‌టెన్నిస్ జట్ల ఎంపికలు జరగనున్నట్లు కడప సాఫ్ట్‌టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.పురుషోత్తంరెడ్డి తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల 27, 28వ తేదీల్లో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 9966211903 నంబరును సంప్రదించాలని సూచించారు.

క్వాంటమ్ వ్యాలీ రాష్ట్రస్థాయి పోటీలకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు



రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులతో డైరెక్టర్, తదితరులు

వేంపల్లె, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి క్వాంటమ్ కంప్యూటింగ్ పరీక్షల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 10వ తేదీన రీజనల్ స్థాయి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్‌లో ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. రెండు బృందాలు ఎంపిక కాగా రూ.10వేల నగదు, అవార్డును అందుకున్నారు. ఈ రెండు బృందాల్లోని 12 మందిని రాష్ట్రస్థాయిలో ఈనెలలో అమరావతిలో జరిగే హ్యాకథాన్‌లో పాల్గొంటారని డైరెక్టర్ కుమారస్వామి గుప్త తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు వల్లూరు విద్యార్థులు



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

వల్లూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎస్‌జీఎఫ్ అండర్-14, 17లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సురేశ్‌బాబు తెలిపారు. అండర్-17లో మార్షల్ ఆర్ట్స్ సైక్లింగ్ బాలికల విభాగంలో సింధూరి మొదటిస్థానం, అండర్-14 టైమింగ్ సైక్లింగ్ బాలికల విభాగంలో వైశాలి రెండోస్థానం, అలాగే అండర్-17 బాయ్స్‌టైమింగ్ సైక్లింగ్‌లో 4వ స్థానంలో విశాల్, అండర్-14 బాయ్స్ స్విమ్మింగ్‌లో మొదటిస్థానం భార్గవరెడ్డి సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పీఈటీ సుశీలను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రూ.లక్ష విరాళం

పెండ్లిమర్రి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు ఆర్‌వీ ట్రావెల్స్ ఎండీ ఆర్‌వీ రమణ రూ.లక్ష విరాళాన్ని శుక్రవారం గంగనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇక్బాల్‌కు అందచేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు మరిన్ని వసతులు కల్పిస్తే అద్భుతాలు సృష్టించగలరన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు శివశంకర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పతకాలు సాధిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిశంకర్, గౌస్, తేజోవతి, దశరథరామి రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హెచ్‌ఎంకు చెక్కును అందిస్తున్న ఆర్‌వీ రమణ



ఆటో ఓనర్లకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. దసరా రోజున ఆటో కార్మికులకు రూ.15వేల చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలవుతున్న నేపథ్యంలో ప్రయాణికులు తగ్గిపోయి ఆర్థికంగా నష్టపోతున్నందున వీరిని ఆదుకోనున్నట్లు సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు. అయితే ఆటోవాలాలకు ఆర్థికసాయం పథకం దసరాకు ప్రారంభించనున్నట్లు అనంతపురం సభలో అధికారికంగా ప్రకటించడంతో ఆటోకార్మికుల్లో హర్షాతిరేకాలు మిన్నంటుతున్నాయి.

ఆటో కార్మికులకు.. చంద్రన్న భరోసా



చంద్రబాబు దసరా కానుక అదుర్స్..

- ప్రతి ఏటా రూ.15వేల ఆర్థిక సాయం
- దసరాకు పథకం ప్రారంభం
- ఉమ్మడి కడప జిల్లాలో 30వేల మందికి పైగా లబ్ధి
- ప్రభుత్వంపై రూ.45కోట్ల ఆర్థిక భారం

కడప ఎర్రముక్కపల్లె, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మహిళలకు స్త్రీశక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. దీంతో ఆటోడ్రైవర్ కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని రోజులుగా ఆటోకార్మికులు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఆటో కార్మికులను ఆదుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. పూటగడవడం కష్టంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సాయం వేలాది ఆటో కార్మికుల జీవితాలకు ఆర్థిక భరోసా ఇవ్వనుందని ఆటో కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లాలో 20956 వరకు ఆటోలు ఉన్నాయి. ఇందులో కడప జిల్లాలో 11709 ఆటోలు, అన్నమయ్య జిల్లాలో 9247 వరకు ఆటోలున్నట్లు రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. అనధికారికంగా ఉమ్మడి కడప జిల్లాలో మరో 10వేలకు పైగా ఆటోలు ఉన్నట్లు ఆటో సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు. ఈ పథకం అమలైతే ఉమ్మడి జిల్లాకు రూ.45కోట్ల వరకు నిధులు కావాల్సి ఉంది.

మార్గదర్శకాలు రానున్నాయి..

దసరా నుంచి అమలుకానున్న పథకానికి సంబంధించి ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలు జారీ చేయనుంది. పథకానికి అర్హత సాధించడానికి నిబంధనలపై స్పష్టత ఇవ్వనుంది. సొంత ఆటో ఉన్నవారు, అలాగే అద్దెకు తీసుకొని నడుపుతున్న కార్మికులు ఉమ్మడి జిల్లాలో చాలా మంది ఉన్నారు. ఈ నేపథ్యంలో సొంత ఆటో లేని కార్మికులకు సాయం ఉంటుందా? లేదా? అనే దానిపై స్పష్టత రానుంది. గతంలో ఆటోలు ఉన్నప్పటికీ ఆటోనడిపే లైసెన్సు బ్యాడ్జీలు కలగిన వారికి మాత్రమే పథకం వర్తింపజేశారు. ఈ నేపథ్యంలో కొత్త మార్గదర్శకాలు ఎలా ఉంటాయో చూడాలి..

హరిత పన్ను తగ్గింపు

గత వైసీపీ ప్రభుత్వం హరిత పన్ను పేరుతో వాహనదారుల నుంచి కోట్లలో పిండేసింది. లారీలు, టిప్పర్లు, కార్లు, ఆటోలు, స్కూలు బస్సులు, చివరకు బైక్‌లను కూడా పన్ను పేరుతో జేబులు గుల్ల చేసింది. 2019లో జగన్ ప్రభుత్వం వచ్చాక అన్ని రకాల వాహనాలపై హరిత పన్నును భారీగా పెంచేసింది. అప్పటిదాకా రూ.200 ఉన్న పన్నును వివిధ స్లాబులుగా విడదీసేసింది. వాహనం కొనుగోలు చేసిన తేదీ నుంచి ఏడు నుంచి పదేళ్లు అయితే సగం త్రైమాసిక పన్ను విలువ, వాహనం వయస్సు పది నుంచి పన్నెండేళ్లు అయితే ఒక త్రైమాసికం పన్ను విలువ, 12 ఏళ్లు దాటితే రెండు త్రైమాసికాల పన్ను విలువ పెంచేసింది. దీంతో పెరిగిన పన్ను భారం భరించలేక వాహనదారులంతా ఆందోళనలు చేశారు. అయిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పన్ను దోపిడీ గురించి తెలుసుకున్న చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక రవాణా, రవాణాయేతర వాహనాలపై హరిత పన్నును తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆటో కార్మికులకు భారీగా పన్ను భారం తప్పింది.



చాలా సంతోషంగా ఉంది..

ఆటో కార్మికులకు రూ.15వేలు చంద్రబాబు ప్రకటించడం చాలా సంతోషంగా ఉంది. స్త్రీశక్తి ద్వారా ఇబ్బంది పడుతున్న ఆటో వాళ్లను చంద్రబాబు గుర్తించారు. కూటమి ప్రభుత్వంలో ఆటోకార్మికులకు దసరా సంబరాలే.

- షేక్ రసూల్, ఏఎస్‌ఆర్ నగర్, కడప

ఆటోకు బాడుగలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇటువంటి సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.15వేలు ఆటో కార్మికులకు ఇస్తానని ప్రకటించడం ఎడారిలో నీటి బుగ్గ దొరికినట్లుగా ఉంది. ఆటో కార్మికులకు బాబు ఇచ్చిన దసరా కానుక అదుర్స్ అని చెప్పాలి.



- ఎం.శ్రీనివాసులు, రంపతాడు, పెండ్లిమర్రి

మాకు కూడా వర్తింపజేయాలి..

ఆటో బాడుగకు నడిపిస్తున్నాను. అయితే బాడుగలు రాక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఆటో ఓనర్లతో పాటు మా తోటి బాడుగకు ఆటోలు నడుపుతున్న వారికి కూడా ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలి.



- ఖాజా, ఆచారి కాలనీ, కడప

రిమ్స్ వైద్యులపై విచారణకు మార్గం సుగమం

కలికిరి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కడప 'రిమ్స్' వైద్యశాలలో పనిచేసే నలుగురు వైద్యులతో పాటు కార్యాలయం సూపరింటెండెంట్‌పై నమోదైన ఆరోపణల గురించి విచారణ చేయడానికి మార్గం సుగమం చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది. 2016 అక్టోబరులో ఏసీబీ అధికారులు ఈ ఐదుగురిపై అభియోగాలు నమోదు చేసి తదుపరి చర్యల కోసం ప్రభుత్వానికి నివేదించారు. దాదాపు పదేళ్లుగా ఈ కేసు విచారణ జరగకుండా మూలనపడింది. అప్పట్లో రిమ్స్‌లో పనిచేస్తున్న ఆర్థో విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.సురేశ్వరరెడ్డి, అదే విభాగంలోని మరో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.సంజీవయ్య, మరో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జొన్నా నగేష్, కంటి విభాగంలో పనిచేసే అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంవీడీఎల్ సత్యనారాయణతో పాటు కార్యాలయం సూపరింటెండెంట్ షేక్ మహబూబ్ బాషాలపై కొన్ని అవకతవకలు, అక్రమాలకు సంబంధించిన అభియోగాలు నమోదయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక కేసు విచారణ చేపట్టడానికి తిరుపతి సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి.రవిప్రభును విచారణాధికారిగా నియమిస్తూ 2024 నవంబరు 27న ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విచారణ పూర్తి చేయడానికి రెండు నెలలు గడువు విధించింది. విచారణ మధ్యలో తనకు ఆరోగ్యం సహకరించలేదనే కారణాలతో విచారణాధికారి రవిప్రభు తప్పుకున్నారు. దీంతో తదుపరి విచారణ చేపట్టి పూర్తి చేయడానికి విజయవాడ డైరెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే వైద్య విద్య అదనపు డైరెక్టరు డాక్టర్ డి.వెంకటేశ్వర రావును నియమిస్తూ గత నెల 18 ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తాజాగా విచారణాధికారికి ఏసీబీ నుంచి తగినంత సమాచారం అందజేసి సహకరించడానికి కడప రేంజి ఏసీబీ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాస రెడ్డిని ప్రెజెంటింగ్ అధికారిగా నియమిస్తూ ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

విషద్రావణం తాగి వ్యక్తి ఆత్మహత్య

బ్రహ్మంగారిమఠం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): విషద్రావణం తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండలంలోని భాకరాపేటలో చోటు చేసుకుంది. ఎస్ఐ శివప్రసాద్ వివరాల మేరకు... మండలంలోని పలుగురాల్లపల్లె పంచాయతీ భాకరాపేటలో నివాసం ఉంటున్న డి.నారాయణ (46) ఇటీవల తనకున్న గొర్రెలను కాశినాయన మండలం ఇటుకలపాడుకు చెందిన పిచ్చయ్యకు రూ.7.60 లక్షలకు దాదాపు వంద గొర్రెలను అమ్మాడన్నారు. ఈ నేపథ్యంలో పిచ్చయ్య సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి చివరికి గలాటాలు కూడా జరిగాయన్నారు. ఈ విషయం జీర్ణించుకోలేక నారాయణ విషద్రావణం తాగి గురువారం అర్ధరాత్రి సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడని, రిమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మునయ్య కోనలో మృతదేహం లభ్యం

ముద్దనూరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని జమ్మలమడుగు రోడ్డులో ఉన్న మునయ్యకోన వద్ద శుక్రవారం గంగాధర్ అనే వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. సీఐ తెలిపిన సమాచారం మేరకు.. తొండూరు మండలం గంగాదేవిపల్లెకు చెందిన గంగాధర్(52) రెండు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వచ్చి మునయ్య కోన వద్ద ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు గురువారం తొండూరు పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. ఈ క్రమంలో మునయ్య కోన వద్ద మృతదేహం లభ్యమైంది. కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

ఇంటిపై పడిన పిడుగు

జమ్మలమడుగు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగులో శుక్రవారం సాయంత్రం దిగువపట్నం కాలనీలోని ఆర్ఎంపీ డాక్టర్ జకరయ్య మూడవ అంతస్తుపై పిడుగు పడింది. దీంతో స్లాబుకు పెద్ద రంధ్రం ఏర్పడింది ఇంటిలోని పీవోపీ ధ్వంసమైంది. బండలు పగిలాయి. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో కుటుంబ సభ్యులు, స్థానికులు బయటికి వచ్చారు. భారీ వర్షం కారణంగా పిడుగు పడడంతో ఆ ప్రాంతంలో ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది ఆ ప్రాంతానికి వెళ్లి విచారించారు.



స్లాబుకు రంధ్రం ఏర్పడిన దృశ్యం

అదనపు కట్నం కోసం వేధింపులు

- కేసు నమోదు

పోరుమామిళ్ల, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని మహిళ ఫిర్యాదు చేయడంతో శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ బీఎన్ మూర్తి తెలిపారు. పోరుమామిళ్లలోని వాసవీనగర్‌కు చెందిన బట్టు చంద్రిక 2024లో కర్నాటకకు చెందిన నాగరాజును ప్రేమ వివాహం చేసుకుంది. వివాహమైన కొద్దిరోజులకే ఆమె భర్త నాగరాజు, అత్త అదనపు కట్నం కోసం తనను మానసికంగా శారీరకంగా వేధిస్తున్నారని ఫిర్యాదు చేయగా ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

పులివెందుల, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని యర్రబల్లెకు చెందిన రాములు(54) అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ సీతారామిరెడ్డి తెలిపారు. రాములు విషద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వివరించారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

మైదుకూరు రూరల్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): తన కుతూరు ఇంట్లో ఎవ్వరికి చెప్పకుండా వెళ్లిపోయిందని శుక్రవారం మైదుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఓ మహిళ ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు... మైదుకూరు మండలంలోని ముత్తరాయపల్లె గ్రామానికి చెందిన మేకల సుమతి (22)కి చెంద్రాయుడుతో వివాహమైంది. వీరికి రెండు సంవత్సరాల పాప కూడా ఉంది. చిన్నపాపను తీసుకొని సుమతి ఇంట్లో చెప్పకుండా ఎటో వెళ్లిపోయిందని ఆమె తల్లి మైదుకూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆచూకీ తెలిస్తే 9121100618 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.



మేకల సుమతి

ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ఇద్దరికి జైలుశిక్ష

పోరుమామిళ్ల, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో తిరుపతి కోర్టులో మల్లేపల్లెకు చెందిన కప్పల రమేశ్, గురుప్రసాద్‌లకు ఐదు సంవత్సరాల జైలుశిక్ష, రూ.6లక్షల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. పోరుమామిళ్ల ఫారెస్టు రేంజ్ పరిధిలో 2019లో జరిగిన ఎర్రచందనం కేసులో వీరికి కోర్టు ఈ శిక్ష విధించినట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు.

296 పరుగుల వెనుకంజలో అనంతపురం

- 345 పరుగుల ఆధిక్యంలో నెల్లూరు

కడప స్పోర్ట్స్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న ఏసీఏ సౌత్ జోన్ అండర్-23 మెన్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మ్యాచ్‌లో భాగంగా శుక్రవారం వివిధ జట్ల మధ్య జరుగుతున్న రెండో రోజు ఆటలో ప్రత్యర్థి జట్టుపై అనంతపురం జట్టు 296 పరుగులు, అలాగే మరో మ్యాచ్‌లో నెల్లూరు జట్టు ప్రత్యర్థి జట్టుపై 345 పరుగుల ఆధిక్యత సాధించాయి.

కేఎస్‌ఆర్‌ఎం మైదానంలో..

నగర శివారు ప్రాంత కేఎస్‌ఆర్‌ఎం క్రికెట్ మైదానంలో కర్నూలు, అనంతపురం జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో మొదటిరోజు ఆట ముగిసే సమయానికి 57ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 222 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. 222 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో తిరిగి రెండోరోజు శుక్రవారం బ్యాటింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టు 93.3 ఓవర్లలో 410 పరుగుల భారీ స్కోరు చేసి ఆలౌట్ అయింది. 57 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన గణేశ్ 97పరుగుల వద్ద అవుట్ అయ్యారు. బౌలింగ్ విభాగంలో అనంతపురం జట్టు బౌలరు ప్రమోద్‌కుమార్ 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు ఆట ముగిసే సమయానికి 24ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 114 పరుగులు చేసింది. దీంతో అనంతపురం జట్టు మరో 296 పరుగులు లోటుతో ఎదురీదుతోంది.

ఏసీఏ మైదానంలో..

రిమ్స్ సమీప వైఎస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ మైదానంలో నెల్లూరు, చిత్తూరు జట్ల మధ్య సాగుతున్న మరో మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నెల్లూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో మొదటిరోజు ఆట ముగిసే సమయానికి 75 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 407 పరుగులు భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో కుమార్ 226, సుతేజ్‌రెడ్డి 89 పరుగులతో నాటౌట్‌గా క్రీజ్‌లో నిలిచారు. 407 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో తిరిగి రెండోరోజు బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు మొత్తంగా 105.2 ఓవర్లలో 554 పరుగులు భారీ స్కోరు చేసి ఆలౌట్ అయింది. ఇందులో మాధవ్ 82 పరుగులు చేశారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌కు దిగిన చిత్తూరు జట్టు 47.4 ఓవర్లలో కేవలం 211 పరుగులకే చేతులెత్తేసింది. ఇందులో వై.తేజారెడ్డి 78 పరుగులు చేశారు. కాగా బౌలింగ్ విభాగంలో నెల్లూరు జట్టు బౌలరు అఖిల్ సాలంకే 5 వికట్లు పడగొట్టాడు. దీంతో నెల్లూరు జట్టు 343 పరుగుల మొదటిఇన్నింగ్స్ ఆధిక్యత సాధించినట్లయింది.

'అన్నమాచార్య' అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఉత్తమ అవార్డు

రాజంపేట, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి) : అన్నమాచార్య యూనివర్సిటీ రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ.శ్రీవాణి తన విశిష్టమైన పరిశోధన, కృషి, ప్రతిష్ఠాత్మక పత్రికల్లో చేసిన ప్రచురణలకు సైంటిఫిక్ ఇంటర్నేషనల్ పబ్లిషింగ్ హౌస్‌వారు ఉత్తమ అకడెమిషియన్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా విశ్వ విద్యాలయ చాన్సలర్ సి.గంగిరెడ్డి, వైస్ ఛైర్మన్ సి.ఎల్లారెడ్డిలు డాక్టర్ శ్రీవాణికి అభినందనలు తెలియజేశారు. విశ్వవిద్యాలయానికి ఇలాంటి నిబద్ధతత కలిగిన అధ్యాపకులు ఎంతో అవసర మన్నారు. వారు విద్యార్థులకు మాత్రమే కాకుండా సహచర అధ్యాపకులకు కూడా ప్రేరణగా నిలు స్తారన్నారు. ఉప కులపతి డాక్టర్ ఈ సాయి బాబారెడ్డి డాక్టర్ శ్రీవాణి సేవలను ప్రశంసిం చ్చారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.మల్లికార్జునరావు, హెచ్‌వోడీ డాక్టర్ ఎల్.ఓబులపతి, ఇతర అధ్యాపకులు శ్రీవాణిని అభినందించారు.

మంత్రి కందుల దుర్గేశ్‌ను కలిసిన జనసేన నాయకులు

ఓబులవారిపల్లె, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి) : టూరిజంశాఖ మంత్రి కందుల దుర్గేశ్‌ను శుక్రవారం జనసేనపార్టీ రాయలసీమ కన్వీనర్ జోగినేని మణి కలిసి, ఆయనకు శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పర్యాటకశాఖకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించాలని కోరారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే ఏర్పాట్లలో భాగంగా బాలిరెడ్డిపల్లె పరిధిలో టూరిజం శాఖ ద్వారా ఏర్పాటు చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని కోరినట్లు జనసేన పార్టీ నాయకులు, రాయలసీమ కన్వీనర్ జోగినేని మణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుదర్శన్ శర్మకు గౌరవ డాక్టరేట్..



రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 12 (ఆంధ్ర జ్యోతి): పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు బండాత్మకూరు సుదర్శన్ శర్మ అక్టోబరు 5న హైదరాబాదు లోని రవీంద్రభారతిలో గౌరవ డాక్టరేట్ అందుకో నున్నారు. 12 ఏళ్ల శ్రీవారి కల్యాణోత్సవాలు, సమాజ సేవ చేసిన వారికి సత్కారాలు అందించ డంవంటి కార్యక్రమాలు చేసినందుకు పద్మ భూష ణ్ గుర్రం జాషువా స్మారక కళా పరిషత్ ఆధ్వ ర్యంలో ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నారని శుక్రవారం మీడియాకు వెల్లడిం చారు.

రైల్వే అధికారుల దృష్టికి నందలూరు సమస్యలు

నందలూరు, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి) : దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉదయ్ నాథ్ కోట్లని, చీఫ్ ప్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఎ. శ్రీధర్‌ను నందలూరు రైల్వేస్టేషన్ కన్సలేటివ్ మెంబర్ రాచూరి మురళీ శుక్రవారం కలిసి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం, సీనియర్ సిటిజన్స్ వైద్యం కోసం, తిరుపతి లేక హైదరా బాదుకు వెళ్లాల్సి వస్తుందని అందుకోసం వెంక టాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు 12797-12798 స్టాపింగ్ ఇవ్వాల్సిందిగా కోరారు. దీంతో పాటు నందలూరు రైల్వేకేంద్రంలో ట్రైన్ వాటరింగ్ పాయింట్‌ను ఇవ్వాల్సిందిగా, క్రూబుకింగ్ లాబీ, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, హెల్త్ డిపార్టుమెంట్లను అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయాలపై దక్షిణ మధ్య రైల్వే అదికారులు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

సమాజ భాగస్వామ్యంతోనే జ్వరాల నియంత్రణ



డ్రై డే సందర్భంగా ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

గాలివీడు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి) సమాజ భాగస్వామ్యంతోనే మలే రియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు జ్వరాల వ్యాప్తిని అరికట్టవచ్చునని నూలి వీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శ్వేత, భానుప్రకాశ్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి జయరామయ్య తెలిపారు. మండలంలోని నూలివీడు గ్రామంలో ఫ్రైడే డ్రైడేలో భాగంగా స్థానిక పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి లార్వా సర్వే నిర్వహించారు ఈ సంద ర్భంగా జయరామయ్య మాట్లాడుతూ ఇటీవలే ప్రభుత్వం మలేరియా వ్యాధిని నోటిఫైయ బల్ డిసీస్‌గా గుర్తించిందన్నారు. తీవ్ర జ్వరం, చలి, తలనొప్పి, నీరసం, వాంతులు, వికారం, కనుగుడ్లు పక్కకు తిప్పలేకపోవడం, శరీరంపై దద్దులు, రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్లన నొప్పులు వంటి లక్షణాలు ఈ జ్వరాల్లో కనిపిస్తాయన్నారు. వ్యాధి లక్షణాలను బట్టి రక్తపరీక్షలు చేయిం చుకుని సకాలంలో చికిత్స పొందితే ప్రాణా పాయం ఉండదన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెత్త దిబ్బలు ఊరికి దూరంగా వేసుకోవడం, మురుగు కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం, నీటి నిల్వలేకుండా చూసుకుంటే వ్యాధులు రాకుం డా నివారించవచ్చునని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, నీటిపాత్రలపై మూతలు ఉంచాలి, దోమతెరలు వాడాలి, కిటికీలకు మెస్ కొట్టించాలి, ప్రతిరోజు సాయంత్రం ఇంటిలో పచ్చి వేపాకు పొగ వేసుకోవాలి తదితర విషయాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కర్యకర్తలు కవిత, అహ్మద్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం..'



హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదామని ప్రజా చైతన్య సేవా సంస్థ కోఆర్డినేటర్ వరలక్ష్మీదేవి, సీవీ రమణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దేవలంపల్లి, లక్కిరెడ్డిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చెడు వ్యసనాలకు బానిస కాకూడదని, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను ఆదరించాలన్నారు. సమాజంలో ఎయిడ్స్, క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రమేశ్, ఉపాధ్యాయులు రమణారెడ్డి, సీతారామ, సుబ్బలక్ష్మి దేవి, ఎస్ఎస్‌వో ఆర్‌డబ్ల్యూఎస్ అరేఖ్య, పీఈ లక్ష్మిదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నమండెం : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో హెచ్ఐవీ/ ఎయిడ్స్‌పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, ప్రజా చైతన్య సేవా సంఘం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవీ వ్యాప్తి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏపీఎస్ఏసీఎస్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణమ్మ, ఏఎన్ఎం పీరాబీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీలర్లకు ఈ-పాస్ యంత్రాల పంపిణీ



డీలర్లకు ఈ పాస్ యంత్రాలు అందజేస్తున్న డీసీవోలు

చిన్నమండెం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 1,123 రేషన్ షాపులకు కొత్త ఈ-పాస్ యంత్రాలు పంపిణీ చేసినట్లు సివిల్ సప్లై ఆఫీస్ సిబ్బంది తెలిపారు. మొదటిగా రాయచోటి డివిజన్‌లో ఉన్నటువంటి లక్కిరెడ్డిపల్లె, సంబేపల్లె, వీరబల్లి, సుండుపల్లె మండలాలకు సంబంధించిన డీలర్లు అందరికీ శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి దాదాపు సాయంత్రం దాకా ఈ పాస్ మిషన్లు పంపిణీ చేసినట్లు తెలిసింది. గతంలో ఉన్న బయోమెట్రిక్ మిషన్లు సరిగ్గా పనిచేయడం లేదని, చాలా చోట్ల నెట్‌వర్క్ ఇబ్బందులు కూడా ఎదురయ్యాయని, అందువల్ల కొత్తగా ఈపాస్ మిషన్లు పంపిణీ చేసినట్లు ఆశాఖ సిబ్బంది తెలియజేశారు. శుక్రవారం దాదాపు 200 మంది డీలర్ల దగ్గర ఒక్కొక్క ఈపాస్ మిషన్‌కి 200 రూపాయలు సర్వీస్ చార్జీలు కలెక్షన్ చేసి మిషన్ అందజేసినట్లు డీసీవోలు భయ్యారెడ్డి, సుధీర్‌లు తెలిపారు. ఈపాస్ మిషన్లు తీసుకునేందుకు డివిజన్‌లోని అన్ని మండలాల డీలర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

50 కుటుంబాలు టీడీపీలో చేరిక..



పార్టీలో చేరిన కార్యకర్తలతో ముక్కా

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుక్కల దొడ్డి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు శుక్రవారం టీడీపీ ఇన్‌చార్జ్ కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా కుక్కలదొడ్డి గ్రామస్తులు ముక్కా రూపానందరెడ్డికి ఘన స్వాగతం పలికారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కుక్కలదొడ్డి గ్రామంలో ప్రధాన సమస్యలను అయిన అడిగి తెలుసుకున్నారు. రైల్వే ట్రాక్ పక్కన ఉన్న సుమారు 150 ఎకరాల భూమికి విద్యుత్ సరఫరా కల్పించాలని, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీపై ఎనలేని నమ్మకంతో ముందుకొచ్చిన కుక్కలదొడ్డి గ్రామస్తుల సమస్యలను అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ ఎర్రగుండ్ల జయప్రకాష్, టీడీపీ మైనారిటీ సీనియర్ నాయకులు మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ పటాన్ మౌలా, శెట్టిగుంట సీనియర్ నాయకులు నీలకంఠయ్య, చంద్ర, తల్లెం రమణారెడ్డి, కోడూరు వార్డు సభ్యులు పోతురాజు నవీన్, హేమరాజ్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు రవి, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు ఛైర్మన్‌కు సన్మానం



షఫీనాయక్‌ను సన్మానిస్తున్న టీడీపీ కార్యకర్తలు, సిబ్బంది

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎస్ఎండీ షఫీనాయక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని, తోటి డైరెక్టర్లు కూడా సహాయ సహకారాలు అందించా లన్నారు. అనంతరం రైతు చైతన్య ప్రచార సేవ వేదిక రాష్ట్ర కన్వీనర్ చెంచర్ల ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులు బీజేపీ నాయకులు కొర్లకుంట కృష్ణయ్య ఘనంగా సన్మానించారు. కోకన్వీనర్ చంద్రయ్య, జిల్లా కన్వీనర్ అబ్బాస్‌అలీ ఖాన్, జేబీఎస్ఎస్ లక్కీ శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలి

రాజంపేటటౌన్, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి): రాజంపేట పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించి, ఈ ప్రాంతవాసుల మనోభావాలను గుర్తించాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథిగృహం ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేటను జిల్లా కేంద్రం చేయకుండా ఉండేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగా రాజంపేట నియోజకవర్గం లోని కొన్ని ప్రాంతాలను విభజించి వేరే జిల్లాలకు కలపాలని నేతలు ఆలోచిస్తున్నారని ఆరోపించారు. రాజంపేట ప్రజలు సహనంతో ఓర్పుతో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చాలని, ప్రశాంత వాతావరణంలో పదే పదే అడుగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్య దోరణితో వ్యవహరించడం చాలా బాధాకరమన్నారు. రాజంపేట ప్రజల మనోభావాలను గౌరవించి రాజంపేటను కేంద్రంగా జిల్లా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జిల్లా కేంద్రం జేఏసీ పూల భాస్కర్, సురేష్‌రాజు, మహదేవయ్య, రమణనాయుడు, సుమంత్, రామయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

నందలూరు, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి) : మండల పరిదిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలకు ఈ నెల 17, 18 తేదీల్లో మండల స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో జరిగే ఈ పోటీల్లో 14 ఏళ్ల లోపు బాలబాలికలు రెండు విభాగాలుగాను, 17 ఏళ్ల లోపు బాల బాలికలు మరో రెండు విభాగాలుగాను ఈ పోటీలు నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాయచోటి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి నాగయ్య, మండల విద్యాశాఖాధికారి అనంతకృష్ణ, పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు గంగనపల్లి వెంకటరమణ, ఎసీజీఎఫ్ మండల కో ఆర్డినేటర్ గౌరి సమావేశమై చర్చించి నిర్ణయించారు. నాగిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే ఈ పోటీలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు జరగ నున్నాయని వారు తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, షటిల్, చెస్, యోగా పోటీల్లో నిర్వహిస్తున్నట్లు మండల కోఆర్డినేటర్ గౌరి ప్రకటించారు. వ్యాయామ ఉపాధ్యాయులు సుష్మిత, సునీత, కలిమొల్ల, మగ్దూమి, జగన్, వెంకటమధులు పాల్గొన్నారు.

రుచికరమైన భోజనం అందిస్తాం : పంతగాని



ఉద్యోగులు,కార్మికులతో మాట్లాడుతున్న పంతగాని నరసింహప్రసాద్

ఓబులవారిపల్లె, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి) : ఏపీఎండీసీ క్యాంటీన్‌లో కార్మికులు, ఉద్యోగులకు రుచికరమైన భోజనాలు అందిస్తామని తెలుగు దేశంపార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్ తెలిపారు. క్యాంటీన్ నిర్వహణ టెండరు దక్కించుకున్నది సంపాదన కోసం కాదని, తాను ఇక్కడి ప్రజలకు, కార్మికులకు, ఉద్యోగులకు సేవ చేయాలనే తపనతోనే అని అన్నారు. మధ్యాహ్న భోజన సమయంలో కార్మికులు, ఉద్యోగులను భోజనాలు ఏవిధంగా ఉన్నాయని విచారించి తెలుసుకున్నారు, ఏవైనా లోపాలు ఉంటే సమాచారం ఇవ్వగానే పరిష్కరిస్తామని ఉద్యోగులు, కార్మికులకు హామీ ఇచ్చారు. మంగంపేటలో ఏపీఎండీసీ ఆధ్వర్యంలో బెనిఫిషర్ ప్లాంటు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం శుభపరిణామమని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సీహెచ్ చంద్రశేఖర్, కార్మిక నాయకులు వెంకటేశ్ తెలిపారు.

చట్టాలపై మహిళలకు అవగాహన

గాలివీడు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శారదమ్మ, సోనీ, సుజాతారెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని గొట్టివీడు గ్రామంలో మహిళలకు రక్షణగా ఉన్న చట్టాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శివమ్మ, ఆశవర్కర్ రామాంజు లమ్మ, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంచి ప్రభుత్వంలో అందరికీ మేలు : చమర్తి



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జి జగన్‌మోహన్‌రాజు

రాజంపేట టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలి, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టాలన్న సంకల్పం ఉన్న ఏకైక పార్టీ టీడీపీ అని నియోజక వర్గ ఇన్‌చార్జి చమర్తి జగన్ మోహన్‌రాజు తెలిపారు. శుక్ర వారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి పాలనతో పాటు ప్రజలకు భరోసా ఇవ్వటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. నేపాల్ అల్లర్లలో ఇరుక్కున్న తెలుగువారి కోసం కూటమి ప్రభుత్వం వెనువెంటనే చర్యలు చేపట్టి క్షేమంగా వారి స్వగృహాలకు చేర్చిన ఘనత మన రాష్ట్రానికి దక్కిందన్నారు. నేడు అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. బాధితు లను ఆదుకోవాలని, కనీసం జగన్‌రెడ్డి డిమాండ్ అయినా చేశారా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా కోసం పోరాడడం తప్ప ప్రజల బాధలు పట్టవా అని ఆయన జగన్‌రెడ్డిని ప్రశ్నించారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీ పుట్టిందన్నారు. తెలుగువారి భద్రత భరోసా కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గన్నే సుబ్బనరసయ్య, డీఆర్‌ఎల్ మణి, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

'కబ్జాదారులపై చర్యలు తీసుకోకుంటే ఉద్యమం'



కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

పుల్లంపేట, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి) :ప్రభుత్వ భూముల కబ్జాదారులపై కేసు నమోదు చేస్తారా.. లేక తహసీల్దారు కార్యాలయాన్ని ముట్టడించమంటారా అంటూ సీపీఐ నాయకులు శుక్రవారం తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. మండల పరిధిలోని కేతరాజు పల్లెలో కబ్జా దారులకు గ్రామ రెవెన్యూ సిబ్బంది సహకరించడమే కమ్యూనిస్టు నాయకు లపైనే దాడికి దిగడం ఏమిటని తహసీల్దారు పుల్లారెడ్డిని నిలదీశారు. భూకబ్జాపై మాట్లాడిన మండల సీపీఐ కార్యదర్శి సెల్వకుమార్ ఇంట్లోకి అర్ధరాత్రి చొరబడి దాడి చేశారని, గర్భిణి అయిన ఆయన భార్యను జుట్టు పట్టుకుని లాగారన్నారు. ఇంటిలో వస్తువులు చెల్లాచెదురు చేసి ఆటోను, స్కూటర్‌ను ధ్వంసం చేశారన్నారు. రెవెన్యూ అదికారులు ముడుపులు తీసు కోకపోతే కబ్జాదారులు ఇలా రెచ్చిపోతారా అని ప్రశ్నించారు. భూకబ్జా దారులపై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ జ్యోతి చిన్నయ్య, శివరామకృష్ణదేవర, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు పండుగోల మణి, ఏఐఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు సరోజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఏ ఉపాధ్యక్షుడుగా తుమ్మల లవకుమార్



లవకుమార్

రాయచోటి టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విజయవాడ కేంద్రంగా ఈ నెల 11, 12 తేదీల్లో జరిగిన ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) రాష్ట్ర స్థాయి వర్క్ షాప్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఆ సంస్థ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు తుమ్మల లవకుమార్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా, అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పలు పోరాటాలు నిర్వహించామన్నారు. ఇది గమనించిన రాష్ట్ర నాయకత్వం మరో బాధ్యతను తనకు అప్పగించిందన్నారు. తన మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

'కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెస్తాం'



షర్మిలకు బొకే ఇస్తున్న సురేంద్రారెడ్డి

రాయచోటి టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఏపీ కిసాన్ కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సురేంద్రారెడ్డి అన్నారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో శుక్రవారం నిర్వహించిన కిసాన్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమా వేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కామన ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి, అన్నమయ్య జిల్లా డీసీసీ అధ్యక్షుడు గాజుల బాస్కర్ చేతుల మీదుగా సురేంద్రారెడ్డి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడుగా నియామక పత్రం అందుకున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమా వేశంలో సురేంద్రారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలను తీర్చేది పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశాభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తిరిగి అక్కడున్న కాంగ్రెస్ నాయకులతో కలిసి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పనిచేస్తామని తెలిపారు. అనంతరం షర్మిలమ్మను శాలువా, పూలబొకేతో సత్కరించారు. ఈ పదవికి సహకరించి అగ్ర నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటికి చెందిన నాయకులు చెన్నకృష్ణ, భాస్కర్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్‌కు బీసీ గురుకులం విద్యార్థిని

నందలూరు, సెప్టెంబరు12 (ఆంధ్రజ్యోతి) : కళా ఉత్సవ్-2025 పోటీల్లో గురువారం నందలూరులోని మహాత్మాజ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థిని హాసిని సోలో క్లాసికల్ నృత్య విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ అదేవిధంగా జిల్లా స్థాయిలో నృత్య విభాగంలో దక్షిణ్యకి ద్వితీయ బహుమతి రాగా పాటల పోటీల్లో హర్షితకు కూడా ద్వితీయ బహుమతి వచ్చిందని అన్నారు. విద్యార్థినులకు గొప్పగా శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు ప్రభమరాంబ, హాసినికి పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, ప్రిన్సిపల్ అభినందనలు తెలిపారు.

లక్కిరెడ్డిపల్లె : విద్యార్థి విద్యతో పాటు అన్నింటిలోనూ మిన్నగా ఉండాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వరాల రమేశ్ అన్నారు. ఈ నెల 11న రాయచోటిలో నిర్వహించిన జిల్లా స్థాయి కళా ఉత్సవంలో తమ పాఠశాల విద్యార్థి నులు చందన, అర్చన చిత్ర లేఖనంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచారు. శుక్రవారం ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ రమేశ్ వారికి మెమెంటో, ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు.

అంగన్వాడీ ప్రాజెక్టు కార్యవర్గం ఎన్నిక



విజయలక్ష్మి, ఈశ్వరమ్మ, శివరంజని

రాజంపేట, సెప్టెంబరు12 (ఆంధ్ర జ్యోతి) : రాజంపేట అంగన్వాడీ ప్రాజెక్టు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శుక్రవారం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు, అంగన్వాడీ యూ నియన్ గౌరవాధ్యక్షుడు రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు అధ్యక్షురాలిగా ఎం.విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఎం.ఈశ్వరమ్మ, కోశాధికారిగా పీవీ శివరంజని, ఉపాధ్యక్షులుగా ఎస్.అమరావతి, జి.ఇందిరమ్మ, పి.విజయలక్ష్మి, మమత, వనిత, సహాయ కార్యదర్శులుగా శివజ్యోత్స్న, అనురాధ, ఉమామహేశ్వరి, తులసి, స్వర్ణ ఎన్నికయ్యారని తెలిపారు.

భువనేశ్వరికి పూజలు

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): భుజంగేశ్వర స్వామి ఆలయంలోని భువనేశ్వరి అమ్మవారికి శుక్రవారం పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

బాభౌయ్!

● పీలేరులో గుంపులుగా తిరుగుతున్న శునకాలు ● ఐడి పిల్లల తల్లిదండ్రుల ఆందోళన ● ద్విచక్ర వాహనదారుల్లోనూ భయం




కోటపల్లె రోడ్డులో, రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర కుక్కలు

పీలేరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): 'ఇబ్బుడిముబ్బుడిగా పెరిగిపోతున్న కుక్కల సంతతిని ఎలా నియంత్రించాలో ప్రభుత్వానికి స్పష్టత లేదు.. వాటిని పట్టుకోవడానికి పంచాయతీల్లో నిధులు లేవు.. వాటికి కుటుంబ నియంత్రణ చికిత్స చేయడానికి పశుసంవర్థక శాఖలో సిబ్బంది లేరు.. వెరసి ప్రజారోగ్యానికి, భద్రతకు భరోసా లేదు' అన్నట్లు ఉంది పీలేరులో కుక్కల బెడద. దీంతో పీలేరు పట్టణంలో గ్రామ సింహాలు యథేచ్ఛగా స్వైరవిహారం చేస్తున్నాయి. పట్టణంలోని ఒక ప్రాంతం అని కాకుండా ఎక్కడ చూసినా గుంపులు, గుంపులుగా విహరిస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. రాత్రి వేళల్లో మహిళలు, పిల్లలు బయటకు రావాలంటే భయపతున్నారని, వీధిలోకి రావాలంటే శకునం చూసే రోజులుపోయి శునకం ఉందేమోనని చూసే రోజులు వచ్చాయని పలువురు స్థానికులు వాపోతున్నారు. పీలేరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో శునకాలు చిన్నారులపై దాడులకు తెగపడుతున్నాయని అధికారులకు సమాచారం ఉన్నా వారు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కేవలం ప్రజలు, పాదచారులే కాకుండా వెంటపడుతున్న శునకాల కారణంగా ద్విచక్ర వాహనదారులు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారు.

పెరిగిన కుక్కల సంతతి

పీలేరు పట్టణంలో చికెన్ సెంటర్లు, ఫంక్షన్ హాళ్లు, హోటళ్ల సంఖ్య పెరిగి పుష్కళంగా ఆహారం దొరుకుతుండడంతో వీధి కుక్కల సంతతి ఇటీవల విపరీతంగా పెరిగింది. గొర్రెల మందల్లా అవి పట్టణంలోని అన్ని ప్రధాన రోడ్లలో కనిపిస్తున్నాయి. సాధారణంగా మనుషులను చూస్తే దూరంగా పారిపోయే పరిస్థితి పోయి మనుషులపైకి, వాహనాలపైకి అవి ఎగబడుతున్నాయి. దీంతో అవి వెంటపడుతుండడంతో అటు పాదచారులు, ఇటు ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలోని ఎల్‌బీఎస్ రోడ్డు, ఎస్వీ డీలక్స్ రోడ్డు, బీవీరెడ్డి కాలనీ, ఆర్టీసీ, పాత బస్టాండులు, నాగిరెడ్డి కాలనీ, ఆర్టీసీ నల్లగుట్ట, చెన్నారెడ్డి కాలనీ, అజంతా టాకీసు మిట్ట, యల్లమంద క్రాస్ ప్రాంతాల్లో కుక్కల విహారం ఎక్కువగా ఉంటోంది. వాటి సంచారం పెరిగిన కొద్దీ అవి మనుషుల మీద చేస్తున్న దాడులు పెరుగుతున్నాయి. తమ ఆసుపత్రికి ప్రతిరోజూ రెండు కుక్క కరిచిన కేసులు వస్తున్నాయని పీలేరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. అందుకు గణాంకాలు కూడా సాక్ష్యం ఇస్తున్నాయి. జూన్ మాసంలో 82, జూలైలో 86, ఆగస్టులో 65 కుక్క కాటు కేసులు పీలేరు ఆసుపత్రిలో రిజిష్టర్ అయ్యాయి. ప్రభుత్వ ఆసుపత్రికి రాని కేసులు రోజుకు మరో నాలుగు ఉంటాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇంటికి తిరిగి వచ్చే వరకు భయమే.. పీలేరు పట్టణం విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందుతుండడంతో చుట్టుపక్కల గ్రామాల్లోని చాలా మంది పిల్లలను పట్టణంలోని పలు పాఠశాలలు, ట్యూషన్ సెంటర్లలో తమ పిల్లల్ని చేరుస్తున్నారు. తరగతులను బట్టి ఆయా విద్యార్థులకు ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల ఉదయం ప్రత్యేక తరగతులు ఉంటుంటాయి. కుక్కల కారణంగా ఆయా సమయాల్లో పిల్లల్ని ఒంటరిగా పంపాలంటే భయంగా ఉంటోందని పలువురు స్థానికులు పేర్కొన్నారు. గతంలో మాదిరి అవి మనుషులు, అదిరింపులకు భయపడడం లేదని, ఎంత అదిరించినా అవి పైపైకి వస్తున్నాయని పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

అటకెక్కిన ఏబీసీ పథకం

గతంలో కుక్కల సంఖ్య నియంత్రించడానికి వాటికి ఇంజెక్షన్లు ఇచ్చి హతమార్చేవారు. జంతు ప్రేమికుల నుంచి వ్యతిరేకత ఎదురుకావడంతో ఆ పద్ధతికి స్వస్తి పలికి వాటికి యాంటీ బర్త్ కంట్రోల్(ఏబీసీ) పథకం పేరిట కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించేవారు. ఒక్కో కుక్కకు ఏబీసీ చేయడానికి సుమారు రూ.2,500లు నుంచి రూ.5 వేల వరకు ఖర్చు అవుతుండడంతో గత ప్రభుత్వం దాని గురించి పట్టించుకోలేదు. ఆర్థిక ఇబ్బందులకుతోడు పశుసంవర్థక శాఖలో సరిపడా సిబ్బంది లేకపోవడంతో దానికి మంగళం పాడేశారు. ప్రస్తుతం పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ కుక్కలను పట్టుకున్నా వాటిని తీసుకెళ్లి భాకరాపేట అటవీ ప్రాంతంలో వదిలేస్తున్నారు. అటు వైపు తిరుపతి ప్రాంతంలో పట్టిన కుక్కలను సైతం అక్కడే వదిలేస్తున్నారు. దీంతో అవి కొన్ని రోజులు అటవీ ప్రాంతంలో ఉండడంతో ఆహారం కోసం మళ్లీ జనావాసాలకు చేరిపోతున్నాయి. కుక్కల నియంత్రణ సమస్య కొలిక్కి వచ్చే వరకు వాటి బారిన పడకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యాధికారులు చెబుతున్నారు.

కుక్కల దాడి నుంచి తప్పించుకునే చిట్కాలు

● కుక్కల కళ్లలోకి చూడకూడదు

కుక్కలు పరుగెత్తుతున్న వారిని వెంబడిస్తాయి. కాబట్టి కుక్కలు వెంటబడుతున్నట్లు అనిపిస్తే ప్రశాంతంగా ఉంటూ నిలబడాలి. తద్వారా మనం వాటికి సవాలు విసరడం లేదని అర్థమవుతుంది. కుక్కలతో నేరుగా కన్నులు కలపడం వాటికి సవాలుగా అనిపించవచ్చు కాబట్టి వాటి కళ్లలోకి చూడకూడదు. నెమ్మదిగా వెనక్కు తగ్గాలి.

● రాళ్లు విసురుతున్నట్లు నటించాలి..

కుక్కలు వెంటపడుతున్నప్పుడు రాళ్లు లేక ఏదైనా వస్తువు వాటిపైకి విసరాలి. రాళ్లు తమను దెబ్బతీస్తాయని కుక్కలు గ్రహిస్తాయి. ఒక వేళ అందుబాటులో ఏమీ లేకపోయినా విసురుతున్నట్లు నటించాలి.

● గట్టిగా అరవాలి..

కుక్కలు వెంటబడినా, మన వైపు వస్తున్నట్లు అనిపించినా వాటిని తరుముతున్నట్లు బిగ్గరగా 'నో' లేదా 'స్టాప్' అని అరవాలి. చాలా కుక్కలు ఆ పదాలకు ప్రతిస్పందిస్తాయి. మనం వాటికి ఆర్డర్ వేసినట్లు అర్థం చేసుకుని అవి వెనక్కు తగ్గే అవకాశం ఉంది.

● ఆహారాన్ని ఆఫర్ చేయాలి..

వీలైతే ఆహారాన్ని చూపించి కుక్క దృష్టిని మళ్లించాలి. కుక్కలు మనల్ని వెంబడించకుండా ఉండడానికి ఆహారం సహాయపడుతుంది.

● వైద్యుని వద్దకు...

ఎంతలా ప్రయత్నించినా కుక్క దాడి చేస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. చిన్న గాయం అయినా వైద్యం చేయించుకోవడం ఉత్తమం. కుక్క కాటు ద్వారా ర్యాబిస్ సోకుతుంది. అది ప్రాణాంతకంగా మారవచ్చు.



పీలేరు ఎస్వీ డీలక్స్ వద్ద కుక్కల గుంపు

కుక్క కాటును నిర్లక్ష్యం చేయకూడదు

- ప్రదీప్ కుమార్ రెడ్డి, పశువైద్యాధికారి, పీలేరు



పెంపుడు కుక్క అయినా, వీధి కుక్క అయినా కరిచిందంటే నిర్లక్ష్యం చేయకూడదు. ప్రమాదవశాత్తు కుక్క కాటుకు గురైన వెంటనే ఆ ప్రాంతాన్ని కొళాయి కింద శుభ్రపరచుకుని పసుపు రాయాలి. వెంటనే చికిత్స చేయించుకోవాలి. చాలా మంది వీధి కుక్కల కాటు మాత్రమే ప్రమాదకరం అనుకుంటారు. పెంపుడు కుక్కల కాటు కూడా ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి అప్రమత్తంగా ఉండాలి. కుక్కలన్నింటికీ యాంటీ ర్యాబీస్ వ్యాక్సిన్ వేయించాలి.

త్వరలోనే కుక్కలను పట్టుకుంటాం

- లతీఫ్ ఖాన్, పీలేరు పంచాయతీ ఇన్‌చార్జి ఈవో



పీలేరులో కుక్కల సమస్య ఎక్కువైనట్లు ఇటీవల మాకు కూడా ఫిర్యాదులు వచ్చాయి. ఉన్నతాధికారులతో మాట్లాడి కుక్కల నియంత్రణకు చర్యలు చేపడతాం.

వేతనాలు చెల్లించలేదని కార్మికుల నిరసన



మదనపల్లె ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఐటీయూసీ, బీవైఎస్, పంచాయతీ కార్మికులు

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కురవంక పంచాయతీలో వేతనాలు చెల్లించ లేదని కార్మికులు, వార్డు సభ్యులు నిరసన తెలి పారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదు ట ఐటీయూసీ, బీవైఎస్ నేతలు ధర్నా నిర్వ హించారు. ఐటీయూసీ అధ్యక్షుడు, వార్డు సభ్యు డు గొంగడి కృష్ణమూర్తి మాట్లాడుతూ పంచాయతీలో వాటర్‌వర్క్స్, పారిశుద్ధ్య కార్మికులకు రెండు నెలలుగా వేతనాల బిల్లులు పెట్టలే దన్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మంజులను ప్రశ్నించగా తాను కొత్తగా వచ్చాన ని, పాత వేతనాల బకాయిల బిల్లులను పాత కార్యదర్శితోనే చేయించుకోవాలని చెబుతున్నార న్నారు. రెండు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న కార్మికుల సమస్యపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ తాజ్‌మస్రూర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీవైఎస్ అధ్యక్షుడు పునీత్, వార్డు సభ్యుడు నాగరాజు, పంచాయతీ కార్మికులు హనుమంతు, కేశవ, సురేష్, శంకర, రెడ్డెమ్మ, అలివేలు పాల్గొన్నారు.

తక్కువ వడ్డీకే బంగారం రుణాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఏజీఎం చంద్రకళ, తదితరులు

నిమ్మనపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సహకార కేంద్ర బ్యాంకులో తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై రుణాలను అందిస్తోందని సహకార కేంద్ర బ్యాంకు ఏజీఎం చంద్రకళ తెలిపారు. శుక్రవారం స్థానిక సహకార బ్యాంకులో నిర్వహిస్తున్న లావాదేవీలను పరిశీలించిన ఆమె మాట్లాడుతూ సహకార కేంద్ర బ్యాంకు ఆగస్టు నుంచి వివిధ డిపాజిట్లపై ఆకర్షణీ యమైన వడ్డీ రేట్లను ప్రవేశపెట్టిందన్నారు. లాకర్ సదుపాయం కూడా కల్పించామన్నారు. స్వయం సహాయక గ్రూపు సంఘాల సీనియారిటీని బట్టి రూ.20లక్షల వరకు రుణాలను మంజూరు చేస్తుందన్నారు. మేనేజర్ సోమశేఖ ర్‌రెడ్డి, సూపర్‌వైజర్ శ్రీనివాసులు, సీఈఓ హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మ్యాజిక్ డ్రైన్'తో గ్రామాభివృద్ధి



బండ్లపై గ్రామంలో పర్యటిస్తున్న ఏపీడీ శ్రీనివాసులు తదితరులు

నిమ్మనపల్లి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మ్యాజిక్ డ్రైన్‌ల ఏర్పాటుతో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ఉపాధి ఏపీడీ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మ్యాజిక్ డ్రైన్‌లు ఏర్పాటు చేసేందుకు బండ్లపై గ్రామంలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ గతంలో వున్న డ్రైనేజీ వ్యవస్థ కన్నా ఎంతో అధునాతంగా, సులభంగా మ్యాజిక్ డ్రైన్‌లను నిర్మించవచ్చని తెలిపారు. మ్యాజిక్ డ్రైన్ నిర్మాణాలతో మురుగు నీరు ఎప్పటికప్పుడు భూమిలోకి ఇంకిపోతాయని తెలిపారు. దీంతో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, డిప్యూటీ ఎంపీడీఓ బాలరాజు, ఏపీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్‌అదాలత్

వాల్మీకిపురం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకో వాలని జడ్జి గురు అరవింద్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సివి ల్, క్రిమినల్, బ్యాంకుల రుణాలు, ఇతరత్రా రాజీ కాదగ్గ కేసులన్నింటినీ పరిష్కరించుకోవచ్చన్నారు. పోలీసు అధికారులు, న్యాయవాదులు సహక రిస్తూ ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు.

'వాటర్‌షెడ్' ద్వారా పుష్కలంగా నీరు



ఉప్పరపల్లి ప్రాంతంలో వాటర్‌షెడ్ లో వర్షపు నీరు

పెద్దమండ్యం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి) ప్రభుత్వం భూగర్భ జలాలు పెంపొందించడానికి 'వాటర్‌షెడ్' పథకం ద్వారా ఫారం పాండ్‌లు, చెక్‌డ్యామ్‌లు, చిన్ననీటి కుంటలు, చెక్‌వాల్స్, అమృతస రోవర్ నిర్మాణాలతో ఆయా ప్రాంతాల్లో పుష్కలంగా నీటి నిల్వలతో భూగర్భ జలాలు పెరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత వాటర్‌షెడ్ పథకానికి అధిక నిధులు కేటాయించింది. దీంతో వాటర్‌షెడ్ ద్వారా నీటి నిల్వ పనులు జోరుగా సాగుతున్నాయి. వివరాల్లోకెళితే... ములకచెరువు 2 డబ్ల్యూసీసీ పరిధి పెద్దమండ్యం క్లస్టర్‌లో రెండు మైక్రో వాటర్‌షెడ్‌లు, కలిచెర్ల క్లస్టర్‌లో ఐదు వాటర్‌షెడ్ మంజూరయ్యాయి. పెద్దమండ్యంకు రూ. 10 లక్షల 47 వేలు, కలిచెర్లకు రూ. 12 లక్షల 44 వేలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ నిధుల్లో సహజ వనరులు అభివృద్ధి కోసం మొదటి క్లస్టర్ రూ. 5.73 లక్షలు నిధులను వినియోగించగా కలిచెర్ల2లో రూ.6.65 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. పీఎం ఎస్‌కేఎస్‌వై 2.0 కింద నీటి నిల్వల కోసం మొదటి శ్రేణి వంకలో రాతి చప్పట, కొండ కింద ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, చిన్న ఊట కుంటలు నిర్మాణాలు జరిగాయి. రెండో శ్రేణి పనుల్లో వంకల పక్కన గుంతలు(డీఓపీ) చెక్‌డ్యాంలు, కుంటలు, రైతు పొలాల దిగువ భాగాల్లో ఫారం పాండ్ గుంతలు ఏర్పాటు చేయడంలో ఈ నిధులు వినియోగించారు. వాటర్ షెడ్‌ల చైర్మన్‌లు, కమిటీ సభ్యుల ద్వారా చేపట్టిన పనులకు టీఓలు, రైతులకు వ్యవసాయ పనిముట్లు బోరు ప్లాస్టిక్ పైపులు, టార్పాలిన్ పట్టలు, పశుగ్రాసం కత్తిరించే యంత్రాలు, కాల్వల్లో నీటిని తోడేందుకు కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటా నిధులతో వాటర్‌షెడ్ ద్వారా రైతులకు ఉపయోగపడే పనులతో పాటు భూగర్భ జలాలు పెరుగుదలకు వాటర్‌షెడ్, పనులు చేస్తున్నారు. చిన్న నీటి కుంటలు పశువుల దాహార్తి తీరుస్తున్నాయి. దశలవారీ అన్ని గ్రామాల పరిధిలో మైక్రో వాటర్ షెడ్‌లు మంజూరవు తాయని వాటర్‌షెడ్ పీఓ రవీంద్రుడు వెల్లడించారు.




ఎన్‌ఓపల్లి సమీపంలో అమృత సరోవరంలో వున్న వర్షపు నీరు - పెద్దమండ్యం ప్రాంతంలో నిర్మించిన చిన్న నీటికుంట

నిందితుడిని అరెస్టు చేయాలి



సబ్‌కలెక్టర్ కళ్యాణికి ఫిర్యాదు పత్రం ఇస్తున్న సీపీఐ నేతలు

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్ర జ్యోతి): రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలంలో సీపీఐ నేత సెల్వకుమార్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మదనపల్లె సీపీఐ నేతలు సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం సబ్‌కలెక్టరేట్‌లో సబ్‌కలెక్టర్‌ను కలిసిన సీపీఐ నేతలు కృష్ణప్ప, మురళి మాట్లాడుతూ పుల్లంపేట మండలం దళవాయిపల్లెలో ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుంటుంటే సీపీఐ నేత సెల్వకుమార్ అడుకున్నారన్నారు. దీంతో అతనిపై కక్షగట్టిన కొందరు సెల్వకుమార్ ఇంటిపై దాడికి దిగడమే కాక, విలువైన ఆస్థులు ధ్వంసం చేశారన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు రెడ్డిశేఖర్, మాధవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

పీలేరు రూరల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సీపీఐ నేత సెల్వకుమార్ ఇంటిపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీ.ఎల్. వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పుల్లపేట సీపీఐ మండల కార్యదర్శి ఇంట్లో చొరవబడి కారు, ఆటో సహా ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణకు పాల్పడ్డ వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. పుల్లపేట మండలం దళవాయిపల్లె పంచాయతీ సర్వేనెంబర్ 205, 206లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో దాడికి పాల్పడ్డారని చెప్పారు. దీంతో సీపీఐ నేత ఇంటిపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆక్రణకు గురైన ప్రభుత్వ భూమిని తిరిగి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐటీయూసీ నేతలు షఫి, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్ చేయడం నేరం



ఈవ్ టీజింగ్ విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇస్తున్న టూటౌన్ సీఐ రాజారెడ్డి

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): కళాశాలల వద్ద విద్యార్థులను ఈవ్ టీజింగ్ చేయడం నేరమని టూటౌన్ సీఐ రాజారెడ్డి అన్నారు. మదనపల్లె డీఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం టూటౌన్‌పరిధిలో సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లా, మదనపల్లె సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బందితో కలిసి కళాశాలల వద్ద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్న విద్యార్థులను, మోటర్ బైకులను స్పీడ్‌గా నడుతున్న వారిని పోలీసు స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. మరో సారి ఇలా చేస్తే కఠిన చర్యలు తప్పమని తెలిపారు. 50 మందికిపైగా కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు.

ములకలచెరువుకు కొత్త 108



రికార్డులు తనిఖీ చేస్తున్న రీజనల్ మేనేజర్ పవన్‌కుమార్

ములకలచెరువు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలానికి అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ 108 అంబులెన్స్ అందుబాటులోకి వచ్చింది. మండలంలో కొత్త అంబులెన్స్ సేవలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుత సాధారణ 108తో పోల్చితే ఇందులో ఉన్న సౌకర్యాలు మరింత ఆధునికంగా ఉన్నాయి. శుక్రవారం కొత్త అంబులెన్స్‌ను వైద్య సేవల జిల్లా రీజనల్ మేనేజర్ పవన్‌కుమార్ పరిశీలించారు. పలు రికార్డులు తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

జోళెపాలెం మంగమ్మ సాహిత్యం మరువలేనివి

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రముఖ రచయిత దివంగత జోళెపాలెం మంగమ్మ సాహిత్యం మరువలేనివని డాక్టర్ జోళెపాలెం భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రెడ్డీస్‌కాలనీలో జోళెపాలెం మంగమ్మ శతజయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. మంగమ్మ రచించిన సాహిత్యం, పరిశోధనలు, ప్రతిభా పాఠవాల గురించి గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో రచయిత టీఎస్‌ఏ కృష్ణమూర్తి, గొల్లపూడి తిరుపతిరావు, మునిగోపాల కృష్ణ, వాసా కృష్ణమూర్తి, కామకోటి ప్రసాదరావు, ప్రభాకర్, శ్రీధర్, రెడ్డెప్ప, ఆర్.నందకిశోర్, జయలక్ష్మి, గీత, భవానిప్రసాద్ పాల్గొన్నారు.

ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



విలేకర్లతో మాట్లాడుతున్న మల్లికార్జున


మదనపల్లె టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు గుదిబండగా మారిన ఫీజురీ యింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ ఇచ్చిన హామీ ప్రకారం జీఓ నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. ప్రైవేటు కళాశాలల పోస్టుగ్రాడ్యుయేషన్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పీపీపీ విధానం బదులు ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్ లను వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సాయిహితేష్, అశ్విత్, వెంకటరమణ, సాయిప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్పుల పంపిణీ



నగదు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

బి.కొత్తకోట, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): లయన్స్‌క్లబ్ ఆఫ్ హార్సిలీహిల్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదిత్య కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు రూ.30,000 స్కాలర్‌షిప్పులను అందజేశారు. శుక్రవారం కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామచంద్రా రెడ్డి, మోహన్‌రెడ్డి నగదును విద్యార్థులు తేజ, ఆకాశ్, ఈశ్వర్, లోకేశ్‌కుమార్‌కు అందజేశారు. తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ప్రిన్సిపాల్ ప్రసాద్, మనోజ్‌కుమార్, యశ్వంత్, దేశునందన్ పాల్గొన్నారు.


HAPPY BIRTHDAY
అన్నా
గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
మీ..
దగ్గుపాటి వెంకటేశ్వర రావు
తెలుగుదేశం పార్టీ నాయకులు,
పీలేరు నియోజకవర్గం

బాభౌయ్!

● పీలేరులో గుంపులుగా తిరుగుతున్న శునకాలు ● బడి పిల్లల తల్లిదండ్రుల ఆందోళన ● ద్విచక్ర వాహనదారుల్లోనూ భయం




కోటపల్లె రోడ్డులో, రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర కుక్కలు

పీలేరు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): 'ఇబ్బుడిముబ్బుడిగా పెరిగిపోతున్న కుక్కల సంతతిని ఎలా నియంత్రించాలో ప్రభుత్వానికి స్పష్టత లేదు.. వాటిని పట్టుకోవడానికి పంచాయతీల్లో నిధులు లేవు.. వాటికి కుటుంబ నియంత్రణ చికిత్స చేయడానికి పశుసంవర్థక శాఖలో సిబ్బంది లేరు.. వెరసి ప్రజారోగ్యానికి, భద్రతకు భరోసా లేదు' అన్నట్లు ఉంది పీలేరులో కుక్కల బెడద. దీంతో పీలేరు పట్టణంలో గ్రామ సింహాలు యథేచ్ఛగా స్వైరవిహారం చేస్తున్నాయి. పట్టణంలోని ఒక ప్రాంతం అని కాకుండా ఎక్కడ చూసినా గుంపులు, గుంపులుగా విహరిస్తూ ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. రాత్రి వేళల్లో మహిళలు, పిల్లలు బయటకు రావాలంటే భయపతున్నారని, వీధిలోకి రావాలంటే శకునం చూసే రోజులుపోయి శునకం ఉందేమోనని చూసే రోజులు వచ్చాయని పలువురు స్థానికులు వాపోతున్నారు. పీలేరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో శునకాలు చిన్నారులపై దాడులకు తెగపడుతున్నాయని అధికారులకు సమాచారం ఉన్నా వారు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కేవలం ప్రజలు, పాదచారులే కాకుండా వెంటపడుతున్న శునకాల కారణంగా ద్విచక్ర వాహనదారులు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారు.

పెరిగిన కుక్కల సంతతి

పీలేరు పట్టణంలో చికెన్ సెంటర్లు, ఫంక్షన్ హాళ్లు, హోటళ్ల సంఖ్య పెరిగి పుష్కళంగా ఆహారం దొరుకుతుండడంతో వీధి కుక్కల సంతతి ఇటీవల విపరీతంగా పెరిగింది. గొర్రెల మందల్లా అవి పట్టణంలోని అన్ని ప్రధాన రోడ్లలో కనిపిస్తున్నాయి. సాధారణంగా మనుషులను చూస్తే దూరంగా పారిపోయే పరిస్థితి పోయి మనుషులపైకి, వాహనాలపైకి అవి ఎగబడుతున్నాయి. దీంతో అవి వెంటపడుతుండడంతో అటు పాదచారులు, ఇటు ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. పట్టణంలోని ఎల్‌బీఎస్ రోడ్డు, ఎస్వీ డీలక్స్ రోడ్డు, బీవీరెడ్డి కాలనీ, ఆర్టీసీ, పాత బస్టాండులు, నాగిరెడ్డి కాలనీ, ఆర్టీసీ నల్లగుట్ట, చెన్నారెడ్డి కాలనీ, అజంతా టాకీసు మిట్ట, యల్లమంద క్రాస్ ప్రాంతాల్లో కుక్కల విహారం ఎక్కువగా ఉంటోంది. వాటి సంచారం పెరిగిన కొద్దీ అవి మనుషుల మీద చేస్తున్న దాడులు పెరుగుతున్నాయి. తమ ఆసుపత్రికి ప్రతిరోజూ రెండు కుక్క కరిచిన కేసులు వస్తున్నాయని పీలేరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్ తెలిపారు. అందుకు గణాంకాలు కూడా సాక్ష్యం ఇస్తున్నాయి. జూన్ మాసంలో 82, జూలైలో 86, ఆగస్టులో 65 కుక్క కాటు కేసులు పీలేరు ఆసుపత్రిలో రిజిష్టర్ అయ్యాయి. ప్రభుత్వ ఆసుపత్రికి రాని కేసులు రోజుకు మరో నాలుగు ఉంటాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇంటికి తిరిగి వచ్చే వరకు భయమే..

పీలేరు పట్టణం విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందుతుండడంతో చుట్టుపక్కల గ్రామాల్లోని చాలా మంది పిల్లలను పట్టణంలోని పలు పాఠశాలలు, ట్యూషన్ సెంటర్లలో తమ పిల్లల్ని చేరుస్తున్నారు. తరగతులను బట్టి ఆయా విద్యార్థులకు ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల ఉదయం ప్రత్యేక తరగతులు ఉంటుంటాయి. కుక్కల కారణంగా ఆయా సమయాల్లో పిల్లల్ని ఒంటరిగా పంపాలంటే భయంగా ఉంటోందని పలువురు స్థానికులు పేర్కొన్నారు. గతంలో మాదిరి అవి మనుషులు, అదిరింపులకు భయపడడం లేదని, ఎంత అదిరించినా అవి పైపైకి వస్తున్నాయని పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

అటకెక్కిన ఏబీసీ పథకం

గతంలో కుక్కల సంఖ్య నియంత్రించడానికి వాటికి ఇంజెక్షన్లు ఇచ్చి హతమార్చేవారు. జంతు ప్రేమికుల నుంచి వ్యతిరేకత ఎదురుకావడంతో ఆ పద్ధతికి స్వస్తి పలికి వాటికి యాంటీ బర్త్ కంట్రోల్(ఏబీసీ) పథకం పేరిట కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించేవారు. ఒక్కో కుక్కకు ఏబీసీ చేయడానికి సుమారు రూ.2,500లు నుంచి రూ.5 వేల వరకు ఖర్చు అవుతుండడంతో గత ప్రభుత్వం దాని గురించి పట్టించుకోలేదు. ఆర్థిక ఇబ్బందులకుతోడు పశుసంవర్థక శాఖలో సరిపడా సిబ్బంది లేకపోవడంతో దానికి మంగళం పాడేశారు. ప్రస్తుతం పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కడ కుక్కలను పట్టుకున్నా వాటిని తీసుకెళ్లి భాకరాపేట అటవీ ప్రాంతంలో వదిలేస్తున్నారు. అటు వైపు తిరుపతి ప్రాంతంలో పట్టిన కుక్కలను సైతం అక్కడే వదిలేస్తున్నారు. దీంతో అవి కొన్ని రోజులు అటవీ ప్రాంతంలో ఉండడంతో ఆహారం కోసం మళ్లీ జనావాసాలకు చేరిపోతున్నాయి. కుక్కల నియంత్రణ సమస్య కొలిక్కి వచ్చే వరకు వాటి బారిన పడకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పశువైద్యాధికారులు చెబుతున్నారు.

కుక్కల దాడి నుంచి తప్పించుకునే చిట్కాలు

● కుక్కల కళ్లలోకి చూడకూడదు

కుక్కలు పరుగెత్తుతున్న వారిని వెంబడిస్తాయి. కాబట్టి కుక్కలు వెంటబడుతున్నట్లు అనిపిస్తే ప్రశాంతంగా ఉంటూ నిలబడాలి. తద్వారా మనం వాటికి సవాలు విసరడం లేదని అర్థమవుతుంది. కుక్కలతో నేరుగా కన్నులు కలపడం వాటికి సవాలుగా అనిపించవచ్చు కాబట్టి వాటి కళ్లలోకి చూడకూడదు. నెమ్మదిగా వెనక్కు తగ్గాలి.

● రాళ్లు విసురుతున్నట్లు నటించాలి..

కుక్కలు వెంటపడుతున్నప్పుడు రాళ్లు లేక ఏదైనా వస్తువు వాటిపైకి విసరాలి. రాళ్లు తమను దెబ్బతీస్తాయని కుక్కలు గ్రహిస్తాయి. ఒక వేళ అందుబాటులో ఏమీ లేకపోయినా విసురుతున్నట్లు నటించాలి.

● గట్టిగా అరవాలి..

కుక్కలు వెంటబడినా, మన వైపు వస్తున్నట్లు అనిపించినా వాటిని తరుముతున్నట్లు బిగ్గరగా 'నో' లేదా 'స్టాప్' అని అరవాలి. చాలా కుక్కలు ఆ పదాలకు ప్రతిస్పందిస్తాయి. మనం వాటికి ఆర్డర్ వేసినట్లు అర్థం చేసుకుని అవి వెనక్కు తగ్గే అవకాశం ఉంది.

● ఆహారాన్ని ఆఫర్ చేయాలి..

వీలైతే ఆహారాన్ని చూపించి కుక్క దృష్టిని మళ్లించాలి. కుక్కలు మనల్ని వెంబడించకుండా ఉండడానికి ఆహారం సహాయపడుతుంది.

● వైద్యుని వద్దకు...

ఎంతలా ప్రయత్నించినా కుక్క దాడి చేస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. చిన్న గాయం అయినా వైద్యం చేయించుకోవడం ఉత్తమం. కుక్క కాటు ద్వారా ర్యాబిస్ సోకుతుంది. అది ప్రాణాంతకంగా మారవచ్చు.



పీలేరు ఎస్వీ డీలక్స్ వద్ద కుక్కల గుంపు

కుక్క కాటును నిర్లక్ష్యం చేయకూడదు

- ప్రదీప్ కుమార్ రెడ్డి, పశువైద్యాధికారి, పీలేరు



పెంపుడు కుక్క అయినా, వీధి కుక్క అయినా కరిచిందంటే నిర్లక్ష్యం చేయకూడదు. ప్రమాదవశాత్తు కుక్క కాటుకు గురైన వెంటనే ఆ ప్రాంతాన్ని కొళాయి కింద శుభ్రపరచుకుని పసుపు రాయాలి. వెంటనే చికిత్స చేయించుకోవాలి. చాలా మంది వీధి కుక్కల కాటు మాత్రమే ప్రమాదకరం అనుకుంటారు. పెంపుడు కుక్కల కాటు కూడా ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి అప్రమత్తంగా ఉండాలి. కుక్కలన్నింటికీ యాంటీ ర్యాబీస్ వ్యాక్సిన్ వేయించాలి.

త్వరలోనే కుక్కలను పట్టుకుంటాం

- లతీఫ్ ఖాన్, పీలేరు పంచాయతీ ఇన్‌చార్జి ఈవో



పీలేరులో కుక్కల సమస్య ఎక్కువైనట్లు ఇటీవల మాకు కూడా ఫిర్యాదులు వచ్చాయి. ఉన్నతాధికారులతో మాట్లాడి కుక్కల నియంత్రణకు చర్యలు చేపడతాం.

వేతనాలు చెల్లించలేదని కార్మికుల నిరసన



మదనపల్లె ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఐటీయూసీ, బీవైఎస్, పంచాయతీ కార్మికులు

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కురవంక పంచాయతీలో వేతనాలు చెల్లించ లేదని కార్మికులు, వార్డు సభ్యులు నిరసన తెలి పారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదు ట ఐటీయూసీ, బీవైఎస్ నేతలు ధర్నా నిర్వ హించారు. ఐటీయూసీ అధ్యక్షుడు, వార్డు సభ్యు డు గొంగడి కృష్ణమూర్తి మాట్లాడుతూ పంచాయతీలో వాటర్‌వర్క్స్, పారిశుద్ధ్య కార్మికులకు రెండు నెలలుగా వేతనాల బిల్లులు పెట్టలే దన్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి మంజులను ప్రశ్నించగా తాను కొత్తగా వచ్చాన ని, పాత వేతనాల బకాయిల బిల్లులను పాత కార్యదర్శితోనే చేయించుకోవాలని చెబుతున్నార న్నారు. రెండు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న కార్మికుల సమస్యపై విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ తాజ్‌మస్రూర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీవైఎస్ అధ్యక్షుడు పునీత్, వార్డు సభ్యుడు నాగరాజు, పంచాయతీ కార్మికులు హనుమంతు, కేశవ, సురేష్, శంకర, రెడ్డెమ్మ, అలివేలు పాల్గొన్నారు.

తక్కువ వడ్డీకే బంగారం రుణాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఏజీఎం చంద్రకళ, తదితరులు

నిమ్మనపల్లి, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సహకార కేంద్ర బ్యాంకులో తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై రుణాలను అందిస్తోందని సహకార కేంద్ర బ్యాంకు ఏజీఎం చంద్రకళ తెలిపారు. శుక్రవారం స్థానిక సహకార బ్యాంకులో నిర్వహిస్తున్న లావాదేవీలను పరిశీలించిన ఆమె మాట్లాడుతూ సహకార కేంద్ర బ్యాంకు ఆగస్టు నుంచి వివిధ డిపాజిట్లపై ఆకర్షణీ యమైన వడ్డీ రేట్లను ప్రవేశపెట్టిందన్నారు. లాకర్ సదుపాయం కూడా కల్పించామన్నారు. స్వయం సహాయక గ్రూపు సంఘాల సీని యారిటీని బట్టి రూ.20లక్షల వరకు రుణాలను మంజూరు చేస్తుందన్నారు. మేనేజర్ సోమశేఖ రరెడ్డి, సూపర్‌వైజర్ శ్రీనివాసులు, సీఈఓ హరినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మ్యాజిక్ డ్రైన్'తో గ్రామాభివృద్ధి



బండ్లపై గ్రామంలో పర్యటిస్తున్న ఏపీడీ శ్రీనివాసులు తదితరులు

నిమ్మనపల్లి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): మ్యాజిక్ డ్రైన్‌ల ఏర్పాటుతో గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ఉపాధి ఏపీడీ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మ్యాజిక్ డ్రైన్‌లు ఏర్పాటు చేసేందుకు బండ్లపై గ్రామంలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ గతంలో వున్న డ్రైనేజీ వ్యవస్థ కన్నా ఎంతో అధునాతంగా, సులభంగా మ్యాజిక్ డ్రైన్‌లను నిర్మించవచ్చని తెలిపారు. మ్యాజిక్ డ్రైన్ నిర్మాణాలతో మురుగు నీరు ఎప్పటికప్పుడు భూమిలోకి ఇంకిపోతాయని తెలిపారు. దీంతో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, డిప్యూటీ ఎంపీడీఓ బాలరాజు, ఏపీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్‌అదాలత్

వాల్మీకిపురం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకో వాలని జడ్జి గురు అరవింద్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సివి ల్, క్రిమినల్, బ్యాంకుల రుణాలు, ఇతరత్రా రాజీ కాదగ్గ కేసులన్నింటినీ పరిష్కరించుకోవచ్చన్నారు. పోలీసు అధికారులు, న్యాయవాదులు సహక రిస్తూ ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలన్నారు.

'వాటర్‌షెడ్' ద్వారా పుష్కలంగా నీరు



ఉప్పరపల్లి ప్రాంతంలో వాటర్‌షెడ్ లో వర్షపు నీరు

పెద్దమండ్యం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి) ప్రభుత్వం భూగర్భ జలాలు పెంపొందించడానికి 'వాటర్‌షెడ్' పథకం ద్వారా ఫారం పాండ్‌లు, చెక్‌డ్యామ్‌లు, చిన్ననీటి కుంటలు, చెక్‌వాల్స్, అమృతస రోవర్ నిర్మాణాలతో ఆయా ప్రాంతాల్లో పుష్కలంగా నీటి నిల్వలతో భూగర్భ జలాలు పెరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత వాటర్‌షెడ్ పథకానికి అధిక నిధులు కేటాయించింది. దీంతో వాటర్‌షెడ్ ద్వారా నీటి నిల్వ పనులు జోరుగా సాగుతున్నాయి. వివరాల్లోకెళితే... ములకచెరువు 2 డబ్ల్యూసీసీ పరిధి పెద్దమండ్యం క్లస్టర్‌లో రెండు మైక్రో వాటర్‌షెడ్‌లు, కలిచెర్ల క్లస్టర్‌లో ఐదు వాటర్‌షెడ్ మంజూరయ్యాయి. పెద్దమండ్యంకు రూ. 10 లక్షల 47 వేలు, కలిచెర్లకు రూ. 12 లక్షల 44 వేలు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ నిధుల్లో సహజ వనరులు అభివృద్ధి కోసం మొదటి క్లస్టర్ రూ. 5.73 లక్షలు నిధులను వినియోగించగా కలిచెర్ల2లో రూ.6.65 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. పీఎం ఎస్‌కేఎస్‌వై 2.0 కింద నీటి నిల్వల కోసం మొదటి శ్రేణి వంకలో రాతి చప్పట, కొండ కింద ప్రాంతాల్లో ట్రెంచ్‌లు, చిన్న ఊట కుంటలు నిర్మాణాలు జరిగాయి. రెండో శ్రేణి పనుల్లో వంకల పక్కన గుంతలు(డీఓపీ) చెక్‌డ్యాంలు, కుంటలు, రైతు పొలాల దిగువ భాగాల్లో ఫారం పాండ్ గుంతలు ఏర్పాటు చేయడంలో ఈ నిధులు వినియోగించారు. వాటర్ షెడ్‌ల ఛైర్మన్‌లు, కవిటీ సభ్యుల ద్వారా చేపట్టిన పనులకు టీఓలు, రైతులకు వ్యవసాయ పనిముట్లు బోరు ప్లాస్టిక్ పైపులు, టార్పాలిన్ పట్టలు, పశుగ్రాసం కత్తిరించే యంత్రాలు, కాల్వల్లో నీటిని తోడేందుకు కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం వాటా నిధులతో వాటర్‌షెడ్ ద్వారా రైతులకు ఉపయోగపడే పనులతో పాటు భూగర్భ జలాలు పెరుగుదలకు వాటర్‌షెడ్, పనులు చేస్తున్నారు. చిన్న నీటి కుంటలు పశువుల దాహార్తి తీరుస్తున్నాయి. దశల వారీ అన్ని గ్రామాల పరిధిలో మైక్రో వాటర్ షెడ్‌లు మంజూరవు తాయని వాటర్‌షెడ్ పీఓ రవీంద్రుడు వెల్లడించారు.




ఎన్‌ఓపల్లి సమీపంలో అమృత సరోవరంలో వున్న వర్షపు నీరు - పెద్దమండ్యం ప్రాంతంలో నిర్మించిన చిన్న నీటికుంట

నిందితుడిని అరెస్టు చేయాలి



సబ్‌కలెక్టర్ కళ్యాణికి ఫిర్యాదు పత్రం ఇస్తున్న సీపీఐ నేతలు

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 12 (ఆంధ్ర జ్యోతి): రైల్వేకోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలంలో సీపీఐ నేత సెల్వకుమార్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని మదనపల్లె సీపీఐ నేతలు సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణికి ఫిర్యాదు చేశారు. శుక్రవారం సబ్‌కలెక్టరేట్‌లో సబ్‌కలెక్టర్‌ను కలిసిన సీపీఐ నేతలు కృష్ణప్ప, మురళి మాట్లాడుతూ పుల్లంపేట మండలం దళవాయిపల్లెలో ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుంటుంటే సీపీఐ నేత సెల్వకుమార్ అడుకున్నారన్నారు. దీంతో అతనిపై కక్షగట్టిన కొందరు సెల్వకుమార్ ఇంటిపై దాడికి దిగడమే కాక, విలువైన ఆస్తులు ధ్వంసం చేశారన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు రెడ్డిశేఖర్, మాధవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

పీలేరు రూరల్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సీపీఐ నేత సెల్వకుమార్ ఇంటిపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టీ.ఎల్. వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పుల్లపేట సీపీఐ మండల కార్యదర్శి ఇంట్లో చొరవబడి కారు, ఆటో సహా ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారని ఆరోపించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణకు పాల్పడ్డ వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. పుల్లపేట మండలం దళవాయిపల్లె పంచాయతీ సర్వేనెంబర్ 205, 206లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న వారిపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో దాడికి పాల్పడ్డారని చెప్పారు. దీంతో సీపీఐ నేత ఇంటిపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆక్రణకు గురైన ప్రభుత్వ భూమిని తిరిగి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఏఐటీయూసీ నేతలు షఫి, బషీర్, తదితరులు పాల్గొన్నారు.

ఈవ్ టీజింగ్ చేయడం నేరం



ఈవ్ టీజింగ్ విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇస్తున్న టూటౌన్ సీఐ రాజారెడ్డి

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): కళాశాలల వద్ద విద్యార్థులను ఈవ్ టీజింగ్ చేయడం నేరమని టూటౌన్ సీఐ రాజారెడ్డి అన్నారు. మదనపల్లె డీఎస్పీ మహేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం టూటౌన్‌పరిధిలో సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రహీముల్లా, మదనపల్లె సబ్ డివిజన్ శక్తి టీం సిబ్బందితో కలిసి కళాశాలల వద్ద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్న విద్యార్థులను, మోటర్ బైకులను స్పీడ్‌గా నడుతున్న వారిని పోలీసు స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. మరో సారి ఇలా చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. 50 మందికిపైగా కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు.

ములకలచెరువుకు కొత్త 108



రికార్డులు తనిఖీ చేస్తున్న రీజనల్ మేనేజర్ పవన్‌కుమార్

ములకలచెరువు, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలానికి అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ 108 అంబులెన్స్ అందుబాటులోకి వచ్చింది. మండలంలో కొత్త అంబులెన్స్ సేవలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుత సాధారణ 108తో పోల్చితే ఇందులో ఉన్న సౌకర్యాలు మరింత ఆధునికంగా ఉన్నాయి. శుక్రవారం కొత్త అంబులెన్స్‌ను వైద్య సేవల జిల్లా రీజనల్ మేనేజర్ పవన్‌కుమార్ పరిశీలించారు. పలు రికార్డులు తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

జోళెపాలెం మంగమ్మ సాహిత్యం మరువలేనివి

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ప్రముఖ రచయిత దివంగత జోళెపాలెం మంగమ్మ సాహిత్యం మరువలేనివని డాక్టర్ జోళెపాలెం భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రెడ్డీస్‌కాలనీలో జోళెపాలెం మంగమ్మ శతజయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. మంగమ్మ రచించిన సాహిత్యం, పరిశోధనలు, ప్రతిభా పాఠవాల గురించి గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో రచయిత టీఎస్‌ఏ కృష్ణమూర్తి, గొల్లపూడి తిరుపతిరావు, మునిగోపాల కృష్ణ, వాసా కృష్ణమూర్తి, కామకోటి ప్రసాదరావు, ప్రభాకర్, శ్రీధర్, రెడ్డెప్ప, ఆర్.నందకిశోర్, జయలక్ష్మి, గీత, భవానిప్రసాద్ పాల్గొన్నారు.

ఫీజురీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలి



విలేకర్లతో మాట్లాడుతున్న మల్లికార్జున

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు గుదిబండగా మారిన ఫీజురీ యింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ ఇచ్చిన హామీ ప్రకారం జీఓ నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. ప్రైవేటు కళాశాలల పోస్టుగ్రాడ్యుయేషన్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పీపీపీ విధానం బదులు ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్ లను వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ సాయిహితేష్, అశ్విత్, వెంకటరమణ, సాయిప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్పుల పంపిణీ



నగదు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

బి.కొత్తకోట, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): లయన్స్‌క్లబ్ ఆఫ్ హార్సిలీహిల్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదిత్య కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు రూ.30,000 స్కాలర్‌షిప్పులను అందజేశారు. శుక్రవారం కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామచంద్రారెడ్డి, మోహన్‌రెడ్డి నగదును విద్యార్థులు తేజ, ఆకాశ్, ఈశ్వర్, లోకేశ్‌కుమార్‌కు అందజేశారు. తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ప్రిన్సిపాల్ ప్రసాద్, మనోజ్‌కుమార్, యశ్వంత్, దేశునందన్ పాల్గొన్నారు.

ఖోఖో..కబడ్డీ విజేతగా కొత్త మంచూరు హైస్కూల్




ఆటల పోటీల్లో విజేతగా నిలిచిన కొత్తమంచూరు హైస్కూల్ జట్టు

వాల్మీకిపురం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కొత్తమంచూరు జడ్పీ హైస్కూల్‌లో క్రీడా పోటీలు నిర్వహించారు. ఖోఖో, కబడ్డీ అండర్-14, 17 విజేతగా కొత్తమంచూరు హైస్కూల్ జట్టు నిలిచింది. బాలికల వాలీబాల్, యోగా పోటీల్లో వాల్మీకిపురం అంబేడ్కర్ గురుకుల పాఠశాల విజేతలుగా నిలవగా షటిల్ బాడ్మింటన్‌లో చింతపర్తి విద్యార్థులు విజయం సాధించారు. మండల స్థాయి పోటీల్లో విజేత జట్లు మదనపల్లెలో జరిగే డివిజన్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి నాగరాజు తెలిపారు.

ఘనంగా హిందీ దివస్

ములకలచెరువు, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): బురకాయలకోట జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. బి.కొత్తకోట మండలం గట్టు జడ్పీ హైస్కూల్‌లో పనిచేస్తూ హిందీ భాషకు సేవ చేసిన ఉపాధ్యాయుడు జాఫర్‌వలీని సన్మానించారు. అనంతరం హిందీ ఉపాధ్యాయుడు కమాల్‌బాషా హిందీ భాష ప్రాముఖ్యతను వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.











పెరుగుతున్న విష జ్వరాలు

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలుతున్నాయని ఏపీ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేజ్ హెల్త్ కమ్యూనిటీ వర్కర్స్‌తో నిర్వహించిన సమావేశంలో కార్యదర్శులు పరిశుభ్రత పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. గ్రామాల్లో శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత గ్రామ పంచాయతీ కార్యదర్శులదే, వారు విధులు సక్రమంగా నిర్వహించక నిర్లక్ష్యంతో ప్రజలు అనారోగ్యాల పాలు అవుతున్నారన్నారు. జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు.

లింగ సమానత్వంపై అవగాహన కల్పించాలి

మదనపల్లె టౌన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): సమాజంలో స్త్రీ, పురుషులందరూ సమానమే అని, లింగ సమానత్వంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మిషన్‌శక్తి కో ఆర్డినేటర్, సీడీపీఓ నాగవేణి పేర్కొన్నారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మదనపల్లె, తంబళ్లపల్లె, వాల్మీకిపురం, బి.కొత్తకోట ఐసీడీఎస్ ప్రాజెక్టులకు చెందిన అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, వర్కర్లతో సంకల్ప కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సమావేశంలో సీడీపీఓ మాట్లాడుతూ 10 రోజులుగా జిల్లాలో సంకల్ప కార్యక్రమంపై అంగన్‌వాడీ సిబ్బందికి శిక్షణ, సూచనలు ఇచ్చామన్నారు. భ్రూణ హత్యల నిషేధం వుందని, ఎక్కడా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్ రఫి, సీడీపీఓలు సుజాత, భారతి, భాగ్యమ్మ, సూపర్‌వైజర్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

కోర్టులో గంగమ్మకు ప్రత్యేక అలంకరణ



మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): కోర్టు ఆవరణలో ఉన్న కోర్టులో గంగమ్మకు ఆలయ కమిటీ సభ్యులు పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. రాహుకాలంలో మహిళలు చీర, జాకెట్లు, పసుపు, కుంకుమలు పొంగళ్ల నైవేద్యంగా సమర్పించారు.

నేడు ధర్మపథంలో మహాతైలాభిషేకం

వాల్మీకిపురం, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): ధర్మపథం సమూహాలయంలో శనివారం ఉదయం షిరిడీసాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో శనీశ్వరస్వామికి మహాతైలాభిషేకం చేయనున్నట్లు ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీనివాసాచార్యులు పేర్కొన్నారు. ఏకవార రుద్రాభిషేకం, మృత్యుంజయ హోమం, విశేష పూజలు జరుగుతాయని అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు.

కామర్స్‌లో ప్రత్యేక ప్రవేశం

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ, వలసపల్లె విద్యార్థుల కు శుభవార్త అని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ గీత పేర్కొన్నారు. 11వ తరగతిలో కామర్స్‌లో 21 సీట్లుకు ప్రత్యేకంగా ప్రవేశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నవోదయ విద్యాల యంలో 21 సీట్లకు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా భర్తీ చేయడానికి విద్యాలయ సమితి నిర్ణయిందన్నారు. ప్రస్తు తం ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతు న్న విద్యార్థులు కామర్స్ విత్ మాథ్స్‌లో (ఎంఈసీ) 60 శాతం మార్కులు, టెన్త్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. టీసీ, మార్కులు లిస్టు, స్టడీ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, రెండు ఫొటోలు తీసుకుని ప్రధాన కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. కామర్స్ వితౌట్ మాథ్స్ (సీఈసీ) మాథ్స్‌లో 45 శాతం మార్కులు, టెన్త్‌లో 50 మార్కులు ఉండా లన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

గుర్రంకొండ, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రెడ్డెమ్మకొం డలో జరుగుతున్న అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లు త్వరగా పూర్తి చేయాలని దేవదాయశాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సతీష్ అన్నా రు. ఆలయం వద్ద జరు గుతున్న పనులను తనిఖీ చేసిన ఆయన మాట్లాడు తూ కాంక్రీట్ పనులను నా ణ్యంగా చేయాలన్నారు.



























రాష్ట్ర పోటీలకు క్రీడాకారులు ఎంపిక

మదనపల్లె అర్బన్, సెప్టెంబరు12(ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో శుక్రవారం జిల్లా స్కూల్ గేమ్స్ క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఎంఈఓ రాజగోపాల్ తెలిపారు. ఇందులో బాలికలు 18మంది, బాలురు 18మందిని ఎంపిక చేశారు. వీరికి మదనపల్లె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. స్కూల్ గేమ్స్ చిత్తూరు జిల్లా అండర్19 కార్యదర్శి ఎస్‌బాబు, అన్నమయ్య జిల్లా కార్యదర్శి నాగరాజ, జిల్లా పీడీ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్‌బాబు, కార్యదర్శులు రమేష్‌బాబు, వీరాంజనేయులు, సెలెక్షన్ కమిటీ సభ్యులు మురళీధర్, పీడీలు చంద్రమాకులపల్లె మహేంద్రనాయక్, కురబలకోట భద్రయ్య, కొత్తవారిపల్లె శ్రీనివాసులు, నిమ్మనపల్లె ప్రసాద్, పాల్గొన్నారు. ఎంపికైన బాలబాలిక జట్లు హిందూపురంలో జరిగే స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీల్లో చిత్తూరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించబోతున్నారని, వారికి మదనపల్లె జడ్పీ హైస్కూల్‌లో శిక్షణ ఇస్తున్నట్లు పాఠశాల పీడీలు దేవకమ్మ, అన్సర్‌బాష, సుధాకర్, జలజ తదితరులు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ రాజగోపాల్

ఇసుక తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

మదనపల్లి, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): అక్రమంగా తరలిస్తున్న ఇసుక ను గ్రామస్తులు అడ్డుకున్నారు. దిగువపల్లి ప్రాంతంలో పెద్దేరు కాల్వలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఆ ప్రాంతీయులు పెద్దమండ్యం రెవె న్యూ అధికారులకు సమాచారం అందించారు. స్పందించిన ఆర్ఐ భరత్ కుమార్‌రెడ్డి, వీఆర్వో రెడ్డిశేఖర్ అక్కడికి వెళ్లారు. పెద్దేరు కాల్వలోని ఇసు కను అక్రమంగా ట్రాక్టర్ ద్వారా ఓ వ్యక్తి అమ్మకాలు కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దీంతో రెవెన్యూ అధికారులు రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ తేజశ్వి వెల్లడించారు.

టీడీపీలో వర్గ విభేదాలు

మండలంలోని బండ్రేవు రెవెన్యూ గ్రామ పరిధిలో ఇసుక అక్రమ దందా జరుగుతోంది. ఇసుక అమ్మకాలు, తరలింపుల్లో తరచూ విభేదాలు వస్తు న్నాయని ఆరోపణలున్నాయి. గతంలో ట్రాక్టర్లతో అక్రమంగా తరలిస్తూ ఇతర మండలాల వారికి అమ్ము కుంటూ పట్టుబడి పెద్దమండ్యం పోలీసు స్టేషన్‌లో కేసులు నమో దైన సంఘటనలూ వున్నాయి. ఈ వ్యవహారం కొద్దిగా సద్దుమణిగినా చాపకింద నీరులా వ్యవహారం బట్టబయలైంది. ప్రస్తుతం టీడీపీలో ఒకే వర్గంలో వర్గ విభేదాలతో ఆరోపణలతో ఇసుక రాజకీయాలు ముందుకొచ్చాయని పలువురు వాపోతున్నారు.



సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలి

పీలేరు రూరల్, సెప్టెంబరు (ఆంధ్రజ్యోతి): మారుతున్న వ్యవసాయ పద్దతులకు అణుగుణంగా సేంద్రియ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలని ఏడీ రమణరావు తెలిపారు. శుక్రవారం కమ్మమిట్టపల్లెలో యూరియా సమతుల్య వాడకంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ వరి పంట సాగు చేసిన రైతులు ఎకరాకు రెండు బ్యాగులు మూడు విడతల్లో యూరియా వేయాలన్నారు. వరి నాటే సమయంలో ఒక బ్యాగు, 30 రోజులకు అర బ్యాగు, 60 రోజులకు(పొట్ట దశలో) అర బ్యాగు చొప్పున వేయాలని సూచించారు. ఒక బ్యాగు యూరియా బదులు 500 మిల్లీలు నానో యూరియా ఎకరాకు రెండు, మూడో దశలో పిచికారీ చేయాలని సూచించారు. దీని ద్వారా 80 శాతం నత్రజని పంటకు అందుతుందన్నారు. మండల వ్యవసాయాధికారి రమాదేవి, మాస్టర్ ట్రైనర్ సుధారాణి మాట్లాడారు.

ప్రతి కేంద్రంలో లభ్యం

పెద్దతిప్పసముద్రం, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రతి రైతుసేవా కేంద్రంలో యూరియా అందించేందుకు సిద్దంగా ఉన్నామని వ్యవసాయాధికారి ప్రేమలత వెల్లడించారు. శుక్రవారం ఆమె మల్లెల, కందుకూరుల్లోని రైతు సేవా కేంద్రాల్లో యూరియాను పంపిణీ చేశారు.యూరియా కావాల్సిన రైతులు రైతుసేవా కేంద్రాల్లో సంప్రదించి తీసుకెళ్లాలన్నారు.సర్పంచ్ శ్రీకంఠరెడ్డి, కుందిలి వెంకటరెడ్డి, బి. శ్రీనివాస్, గంగులప్ప పాల్గొన్నారు.

ప్రతి రైతుకూ సరఫరా చేస్తాం


మల్లెల రైతుసేవా కేంద్రంలో యూరియాను పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కురబలకోట, సెప్టెంబరు 12(ఆంధ్రజ్యోతి): అవసరమైన ప్రతి రైతుకూ యూరియాను సరఫరా చేస్తా మని ఎంపీడీఓ గంగయ్య పేర్కొన్నారు. అంగళ్లు రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియాను అందజేసిన ఆయన రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి రైతులతో మాట్లాడుతూ రైతులు ఈ క్రాప్ నమోదు, ఆధార్, పాసుపుస్తకం అందజేసి కొనుగోలు చేయాలన్నారు.

























